వాయిస్ ఆఫ్ ప్రజలు

# వాయిస్ టుడే

TGTEL/25/A2649

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

సోమవారం, నవంబరు 24, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ఈరోజు సీజేఐగా సూర్యకాంత్ ప్రమాణ స్వీకారం



న్యూఢిల్లీ: భారత సుప్రీంకోర్టు కొత్త ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ఈరోజు ప్రమాణం చేయనున్నారు. ఆదివారం పదవీ విరమణ చేసిన జస్టిస్ బీఆర్ గవాయ్‌కు అనంతరం ఆయన 53వ సీజేఐగా బాధ్యతలు స్వీకరిస్తున్నారు. రాష్ట్రపతి భవన్‌లో జరగబోయే ప్రమాణ స్వీకార వేడుకకు ఈసారి ప్రత్యేక ఆకర్షణలు ఉన్నాయి.అక్టోబర్ 30వ తేదీన భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన జస్టిస్ సూర్యకాంత్ దాదాపు 15 నెలలపాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. 65 ఏళ్ల వయసు పూర్తిచేసుకునే 2027 ఫిబ్రవరి 9న ఆయన పదవీ విరమణ చేయనున్నారు.



# సేవస్ఫూర్తికి సాయిబాబా ప్రతీక

**ఆయన బోధనలు కోట్ల మందికి మార్గదర్శకం**

**ఇతరుల కోసం జీవించడం ఆధ్యాత్మికత సారాంశం**

**సేవలోనే బాబా నిజమైన వారసత్వం: ఉపరాష్ట్రపతి**

**శతజయంతి ఉత్సవాల్లో రాధాకృష్ణన్ పిలుపు**

పుట్టపర్తి : ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ సత్యసాయిబాబాను శాంతి, ప్రేమ, నిస్వార్థ సేవలకు సజీవ ప్రతిరూపంగా అభివర్ణించారు. 'అందరినీ ప్రేమించు-అందరినీ సేవించు', 'ఎల్లప్పుడూ సహాయం చేయి-ఎవరికీ హాని చేయకు' వంటి బాబా సందేశాలు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని హిల్‌వ్యూ స్టేడియంలో ఆదివారం జరిగిన సత్యసాయి శతజయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ప్రారంభంలో భారత మాతకు, సత్యసాయికి వందనాలు సమర్పించారు. ఈ వేదికపై ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, త్రిపుర గవర్నర్ ఎన?.ఇంద్రసేనారెడ్డి, మంత్రి లోకేశ్, పలు రాష్ట్రాల హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులతో కలిసి పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. 1964-65 కాలంలో తమ కుటుంబానికి సాయిబాబా ఇచ్చిన ఆశీస్సులను ఉపరాష్ట్రపతి గుర్తుచేసుకున్నారు. తమిళం మాత్రమే తెలిసిన తన అత్తయ్య ఒంటరిగా పుట్టపర్తికి వచ్చి 15 రోజులు ఉండి బాబా ఆశీర్వాదం పొందడం ఆయన దైవసత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. "ఇతరుల కోసం జీవించడం ఆధ్యాత్మికత యొక్క అసలు పాఠం" అని ఒక తమిళ కవి చెప్పిన భావాన్ని ఉదహరించారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్టు దేశవ్యాప్తంగా అందిస్తున్న సేవలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఉచిత విద్యను అందిస్తున్న సత్యసాయి విశ్వవిద్యాలయం, గ్రామీణ వైద్యసేవలు, ఉచిత గుండె శస్త్రచికిత్సలు, తాగునీటి ప్రాజెక్టులు, విపత్తుల్లో మానవసేమఇవి లక్షలాది మందికి వరంగా

(మిగతా 2వ పేజీలో)

## పంచాయతీ పోలింగ్‌కి

# కౌంట్‌డౌన్!

**26న ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ఎస్ఈసీ సిద్ధత**

**సర్పంచ్, వార్డు రిజర్వేషన్లపై జిల్లాల గెజిట్లు పూర్తయ్యే దశలో**

**ఈరోజే ఎస్ఈసీకి తుది రిపోర్ట్ చేరనున్న సూచనలు**

**రిజర్వేషన్లతోనే ఎన్నికల ప్రక్రియకు గ్రీన్ సిగ్నల్**




హైదరాబాద్: రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభ దశకు చేరుకుంది. స్థానిక సంస్థల పోలింగ్ నిర్వహణ కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లను వేగవంతం చేస్తోంది. ఈ నెల 26న అధికారిక ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేయడానికి ఎస్ఈసీ చివరి దశ పనులతో ముమ్మరంగా నిమగ్నమైందని సమాచారం. పోలింగ్ ప్రక్రియను కూడా అతి త్వరలోనే పూర్తిచేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. గ్రామీణ స్థానిక సంస్థలకు జరగబోయే ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్ల ప్రక్రియ జిల్లాల వారీగా వాస్తవానికి పూర్తయింది. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు వార్డు సభ్యుల ?

(మిగతా 2వ పేజీలో)



## ఎస్సీ రిజర్వేషన్లలో క్రీమీలేయర్ తొలగింపుపై సీజేఐ సూచన

**క్రీమీలేయర్‌ను తప్పిస్తేనే నిజమైన లబ్ధిదారులకు ప్రయోజనం**

**రిజర్వేషన్లపై తుది నిర్ణయం పార్లమెంట్‌దే అని సీజేఐ స్పష్టం**

**రిటైర్మెంట్ తర్వాత ఏ పదవీ చేపట్టనన్న బీఆర్ గవాయ్**

న్యూఢిల్లీ: ఎస్సీ రిజర్వేషన్లలో ఆర్థికంగా బలమైన కుటుంబాలను (క్రీమీలేయర్) తప్పించాల్సిన అవసరం ఉందని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ అభిప్రాయపడ్డారు. ఒకసారి రిజర్వేషన్ ప్రయోజనం పొందిన కుటుంబాలు తరతరాలకు అదే ప్రయోజనాన్ని తీసుకుంటే అసలు లక్ష్యమే దెబ్బతింటుందని వ్యాఖ్యానించారు. "నిజంగా వెనుకబడినవారికే ఈ ఫలాలు చేరాలి" అని ఆయన స్పష్టం చేశారు. రిటైర్మెంట్ సందర్భంగా ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. తన సర్వీస్‌పై పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో ఎటువంటి పదవీ స్వీకరించనని వెల్లడించారు. కోర్టుల్లో పెండింగ్ కేసులు, తనపై జరిగిన బూటు విసిరిన ఘటన, రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తాజా తీర్పుపై వచ్చిన విమర్శలపై కూడా స్పందించారు. కొలీజియం వ్యవస్థ న్యాయవ్యవస్థ స్వతంత్రతకు ఎంతో కీలకం అని జస్టిస్ గవాయ్ చెప్పారు. లోపాలు లేని వ్యవస్థ ఏదీ లేదని కానీ న్యాయమూర్తుల నియామకంలో కేంద్ర నిఘా సంస్థల నివేదికలు, ఎగ్జిక్యూటివ్ సూచనలు కూడా పరిగణనలోకి తీసుకుంటామని

(మిగతా 2వ పేజీలో)



# ఎస్సీ రిజర్వేషన్లలో క్రీమీలేయర్ తొలగింపుపై సీజేఐ సూచన



గుర్తు చేశారు. అసెంబ్లీ ఆమోదం కోరే బిల్లులపై రాష్ట్రపతి, గవర్నర్ గడువు విధించాలని చెప్పిన ఇద్దరు జడ్జీల ధర్మాసనం తీర్పును రాజ్యాంగ బెంచ్ తిరస్కరించగా వచ్చిన విమర్శలపై మాట్లాడుతూ, సంవిధానంలో అలాంటి డెడ్‌లైన్‌కు అవకాశం లేదని స్పష్టం చేశారు.

**మహిళా జడ్జి నియమించలేకపోవడం పట్ల విచారం**

తన పదవీకాలంలో సుప్రీంకోర్టుకు ఏ మహిళా న్యాయమూర్తిని నియమించలేకపోవడం బాధకరమని చెప్పారు. “అలా చేయాలన్న ఉద్దేశం లేకపోవడం కాదు, పరిశీలనలోకి వచ్చిన ప్రతిపాదనల్లో ఏ మహిళా పేరు రాలేదు” అన్నారు. న్యాయస్థానాలను రాజకీయంగా చూపించేందుకు ప్రభుత్వాలకు వ్యతిరేకంగా తీర్పులు ఇవ్వాలన్న పద్ధతిని ఆయన ఖండించారు. విచారణలో తనపై చెప్పు విసిరిన వృద్ధ అడ్వకేట్‌ను క్షమించడానికి గల కారణాలను మరోసారి వివరించారు. సోషల్ మీడియా ద్వారా కోర్టు విచారణల్ని వక్రీకరించే ధోరణి పెరుగుతోందని, ఇది తీవ్ర ఆందోళన కలిగించేదని వ్యాఖ్యానించారు.



## ఏఐ దుర్వినియోగాన్ని అడ్డుకోవాల్సిందే

జోహన్నెస్‌బర్గ్: ఆధునిక యుగంలో అవసరాల సృష్టించుకున్న కృత్రిమ మేధ(ఏఐ) దుర్వినియోగమవుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తంచేశారు. దుర్వినియోగాన్ని అడ్డుకోవడానికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం ప్రపంచదేశాలన్నీ కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఏదైనా సరే మానవ కేంద్రీకృతగా ఉండాలి తప్ప ఆర్థిక కేంద్రీకృతంగా ఉండరాదని చెప్పారు. దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో ఆదివారం జీ20 దేశాల అధినేతల సదస్సులో ప్రధాని మోదీ పాల్గొన్నారు. వేర్వేరు అంశాలపై జరిగిన చర్చా కార్యక్రమాల్లో మాట్లాడారు. టెక్నాలజీ అప్లికేషన్లు ఏ ఒక్క దేశానికో ఉపయోగపడేలా కాకుండా ప్రపంచమంతా వినియోగించుకొనేలా రూపొందించాలని సూచించారు. సామాన్య ప్రజల జీవితాలను మార్చే టెక్నాలజీని ప్రోత్సహించాలని తెలిపారు. ఇండియాలో ‘అందరికోసం సాంకేతికత’అనే విధానం అమలు చేస్తున్నామని వివరించారు. స్పేస్ అప్లికేషన్లు, ఏఐ, డిజిటల్ చెల్లింపుల్లో తమ దేశం ముందంజలో ఉందన్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఇండియాలో ఐఏ ఇంపాక్ట్ సదస్సు నిర్వహించబోతున్నామని ప్రకటించారు. జీ20 దేశాలను ఆహ్వానిస్తున్నామని చెప్పారు.

కృత్రిమ మేధ అనేది ప్రపంచ అభివృద్ధి, మానవాళి బాగుకోసం ఉపయోగపడాలని ప్రధాని మోదీ స్పష్టంచేశారు. దుర్వినియోగం చేస్తే భారీ నష్టం జరుగుతుందన్నారు. దీన్ని అడ్డుకోవడానికి కఠినమైన నిబంధనలు తీసుకురావాలని చెప్పారు. డీప్‌ఫేక్, నేరాలు, ఉగ్రవాద కార్యకలాపాల్లో ఏఐని విచ్చలవిడిగా వాడుకోవడానికి వీల్లేకుండా పారదర్శకత కోసం పటిష్టమైన నియంత్రణ చర్యలు చేపట్టాలని అన్నారు. ఏఐ డిజైన్‌లోని భద్రతాపరమైన ప్రమాణాలు ఉండాలని అభిప్రాయపడ్డారు. ఏఐ వ్యవస్థలు మానవ జీవితాన్ని, భద్రతను, ప్రజా విశ్వాసాన్ని ప్రభావితం చేస్తుంటాయని గుర్తుచేశారు. అందుకే బాధ్యతాయుతమైన ఏఐ వాడకానికి పెద్దపీట వేయాలన్నారు. ఇందులో జవాబుదారీతనం ఉండాలన్నారు. కృత్రిమ మేధ మానవ శక్తి సామర్థ్యాలను పెంచే మాట వాస్తవమే అయినప్పటికీ అంతిమ నిర్ణయం తీసుకొనే బాధ్యత మనుషులపైనే ఉండాలని తేల్చిచెప్పారు.

## గ్లోబల్ సమ్మిట్‌కు పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు

వివిధ శాఖల అధికారులతో మాట్లాడారు. గంటకు పైగా అక్కడ గడిపిన ముఖ్యమంత్రి సమ్మిట్ ఏర్పాట్ల గురించి తెలుసుకుని సలహాలు, సూచనలు ఇచ్చారు. ‘సమ్మిట్‌కు ఫారరీచ్యన్%-% 500 కంపెనీల ప్రతినిధులు హాజరు కాబోతున్న సమయంలో ఏ చిన్న సమస్య కూడా ఉత్పన్నం కావొద్దు. మౌలిక వసతుల కల్పన విషయంలో రాజీ పడొద్దు. మూసీ ప్రక్షాళనలో భాగంగా శుభ్రం చేసిన నీటిని ఫ్యూచర్ సిటీ అవసరాలకు తరలించే ఏర్పాట్లు చేయాలి..’అని ఆదేశించారు మీర్‌ఖాన్‌పేట నుంచి సమీపంలోని స్కిల్స్ యూనివర్సిటీకి చేరుకున్న సీఎం.. అక్కడ కొనసాగుతున్న నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం ఎఫ్‌సీడీఓ కార్యాలయం నిర్మాణ పనులు పరిశీలించారు. అక్కడ అధికారులతో మాట్లాడుతూ గ్లోబల్ సమ్మిట్‌ను విజయవంతం చేయాలని కోరారు. మీడియా కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, గుర్తింపు కార్డులు లేని వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించొద్దని పోలీసులకు సూచించారు. ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, టీయూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి తదితర నేతలు, కలెక్టర్ నారాయణరెడ్డి ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.


## గ్యాస్ లీకై పేలుడు..

వెంగళరావునగర్, నవంబర్ 23: వంటింట్లో సిలిండర్ నుంచి గ్యాస్ లీకై పేలుడు సంభవించింది. గ్యాస్ స్టౌ వెలిగిస్తుండగా..అప్పటికే గ్యాస్ లీకై ఉండటంతో మంటలు ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయి. మంటల్లో చిక్కుకుని ఓ మహిళ సజీవ దహనమవగా..కాపాడేందుకు యత్నించిన ఆమె తల్లిదండ్రులకు గాయాలయ్యాయి. మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రహ్మత్ నగర్ కమాన్ గల్లీలో ఘటన చోటు చేసుకున్నది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. ధూల్‌పేట్‌కు చెందిన సోనుబాయి(36) రహ్మత్‌నగర్ కమాన్ గల్లీలోని తమ పుట్టింటికి వచ్చింది. ఇంట్లో సత్యనారాయణ స్వామి వ్రతం కోసం పుట్టింటివారి పిలుపుతో శనివారం ఇక్కడికి వచ్చింది. జీ ప్లస్ ఒన్‌లోని ఇంట్లో ఇల్లంతా బంధులతో కళకళలాడసాగింది. పిండి వంటలు వండేందుకు సోనుబాయి స్టౌ వెలిగించింది. అప్పటికే వంటిల్లు అంతా గ్యాస్‌తో నిండిపోయి ఉండటంతో ఒక్కసారిగా పెద్ద పేలుడుతో మంటలు చెలరేగాయి. సోనుబాయి ఆ మంటల్లో కాలిపోతూ ఆర్తనాదాలు చేస్తూ పరుగులు తీసింది. కళ్లెదుటే కన్నబిడ్డ మంటల్లో చిక్కుకోవడంతో కాపాడేందుకు యత్నించిన ఆమె తల్లిదండ్రులు, సోదరుడు అజయ్ గాయాలపాలయ్యారు. 90 శాతం కాలిన గాయాలతో సోనుబాయి ప్రాణాలు కోల్పోయింది. సమాచారం అందుకున్న మధురానగర్ పోలీసులు, అగ్నిమాపక సిబ్బం ది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. గాయాలపాలైన ఆమె తల్లిదండ్రులను చికిత్స కోసం దవాఖానకు తరలించారు. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. గ్యాస్ లీకై మంటల్లో కాలిపోయిన బాధిత కుటుంబాన్ని వెంగళరావు నగర్ కార్పొరేటర్ దేదీప్య పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మృతురాలి కుటుంబాని కి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని..ప్రమాదంలో గాయపడ్డ బాధితులకు వైద్య సాయం అందించాలని కోరారు.

### ఐబొమ్మ రవిని వారం రోజుల్లో బెయిల్‌పై తీసుకొస్తా

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఐబొమ్మ పైరసీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో అరెస్ట్ అయిన ఇమంది రవికి వారం రోజుల్లో బెయిల్ ఇప్పిస్తానని ఆయన తరపు న్యాయవాది సలీం ధీమా వ్యక్తం చేశారు. ఈ కేసులో వాదించేందుకు వైజాగ్‌కు చెందిన సీనియర్ హైకోర్టు న్యాయవాది సలీం హైదరాబాద్‌కు వచ్చారు. ఈ సందర్భంగా శనివారం సికింద్రాబాద్‌లో జాతీయ మానవ హక్కుల కమిటీ ఆఫ్ ఇండియా బృందం ఆయనను ప్రత్యేకంగా కలిసింది. కమిటీ జాతీయ అధ్యక్షుడు కటకం శ్రీనివాస్, జాతీయ కోశాధికారి తులసి, లీగల్ సలహాదారురాలు లక్ష్మిసౌజన్య, ఇతర సభ్యులు ఈ భేటీలో పాల్గొన్నారు. అనంతరం కటకం శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ.. కేవలం వారం రోజుల్లోనే ఐబొమ్మ రవిని బెయిల్‌పై బయటకు తీసుకొస్తానని న్యాయవాది సలీం హామీ ఇచ్చారని తెలిపారు. రవి, తాను ఇద్దరూ వైజాగ్‌కు చెందినవారేనని, అందుకే అతడిని బయటకు తీసుకురావడానికి ఎలాంటి ఇబ్బందులనైనా ఎదుర్కొంటానని సలీం చెప్పినట్లు ఆయన వివరించారు.

## సేవస్ఫూర్తికి సాయిబాబా ప్రతీక



మారాయని చెప్పారు. ముఖ్యంగా తెలుగుగంగ పునరుద్ధరణ, చెన్నైకి నిరంతర తాగునీటి సరఫరా వంటి కార్యక్రమాలు అమూల్యమని అభివర్ణించారు. సంఘర్షణలు, ఒత్తిడులతో నిండిన నేటి ప్రపంచానికి బాబా బోధించిన ప్రేమ, సేవ, ఐక్యత వంటి విలువలు అత్యంత అవసరమని రాధాకృష్ణన్ పేర్కొన్నారు. సత్యసాయి మహాసమాధి తర్వాత కూడా భక్తులు పుట్టపర్తికి వచ్చి సేవల్లో కొనసాగడం శ్లాఘనీయం అన్నారు. “సేవ మానవత్వాన్ని కట్టిపడేస్తుంది. ప్రేమ ద్వేషాన్ని జయిస్తుంది. కుటుంబం, సమాజం, దేశంలో శాంతి నెలకొలపడం అందరి బాధ్యత” అని ఆయన చెప్పారు. భగవాన్ వారసత్వాన్ని పదాల్లో కాదు సేవల్లో చూపించాలని ఉపరాష్ట్రపతి పిలుపునిచ్చారు.

## పంచాయతీ పోలింగ్‌కి కౌంట్‌డౌన్!

రిజర్వేషన్లను ఎంపీడీవోలు ఖరారు చేయగా, సర్పంచుల రిజర్వేషన్లను ఆర్‌డీవోలు సిద్ధం చేశారు. వీరు తయారు చేసిన జాబితాలను కలెక్టర్లకు పంపించగా, వారు నిబంధనలతో సరిపోల్చుకుని కీలక పరిశీలన పూర్తిచేశారు. ఈ ప్రక్రియ అనంతరం హైదరాబాద్, మేడ్చల్%-%మల్కాజిగిరి మినహా మిగతా అన్ని జిల్లాల సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్ల గెజిట్ నోటిఫికేషన్లను ఆదివారం కలెక్టర్లు విడుదల చేశారు. ఈ గెజిట్ కాపీలను పూర్తి వివరాలతో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పోర్టల్‌కు అప్లోడ్ చేశారు. జిల్లాల వారీ రిజర్వేషన్ల జాబితాలు ఇప్పటికే ప్రజా సంబంధాల శాఖకు చేరాయి. కొన్ని జిల్లాల నుంచి రావాల్సిన తుది మార్పులు ఉంటే అవన్నీ సోమవారం ఉదయానికే సేకరించి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపేలా అధికారులు కసరత్తు చేస్తున్నారు. రిజర్వేషన్ల ప్రక్రియ ముగిసిన వెంటనే ఎన్నికల నిర్వహణకు ఎటువంటి ఆటంకం ఉండదని అధికారులు చెబుతున్నారు. జిల్లాల గెజిట్ల ఆధారంగానే ఎస్ఈసీ 26న ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.




## బహ్రెయిన్-హైదరాబాద్ విమానానికి బాంబు బెదిరింపు

బహ్రెయిన్-హైదరాబాద్ విమానానికి బాంబు బెదిరింపు రావడంతో శంషాబాద్ విమానాశ్రయంలో తీవ్ర కలకలం రేగింది. బహ్రెయిన్ నుంచి హైదరాబాద్ వస్తున్న గల్ఫ్ ఎయిర్ విమానాన్ని అధికారులు ముందుజాగ్రత్త చర్యగా ముంబైకి మళ్లించారు. ఈ ఘటన ఆదివారం చోటుచేసుకుంది. GF274 విమానంలో 154 మంది ప్రయాణికులు ఉన్నారు. విమానాశ్రయ వర్గాల సమాచారం ప్రకారం, ఆదివారం తెల్లవారుజామున 3 గంటలకు ఎయిర్‌పోర్ట్ కస్టమర్ సపోర్ట్ ఐడీకి ఒక ఈ-మెయిల్ వచ్చింది. విమానంలో బాంబు పెట్టినట్లు అందులో పేర్కొన్నారు. దీంతో, శనివారం రాత్రి 10:20 గంటలకు బహ్రెయిన్‌లో బయలుదేరి, ఆదివారం ఉదయం 4:55 గంటలకు హైదరాబాద్‌లో ల్యాండ్ కావాల్సిన విమానాన్ని ముంబైకి మళ్లించారు. అక్కడ విస్తృత తనిఖీల అనంతరం, విమానం ముంబై నుంచి బయలుదేరి ఉదయం 11:31 గంటలకు హైదరాబాద్‌లో సురక్షితంగా ల్యాండ్ అయింది. ఈ ఘటనపై గల్ఫ్ ఎయిర్ సంస్థ కూడా ఒక ప్రకటన విడుదల చేసింది. భద్రతా కారణాల దృష్ట్యా విమానాన్ని ముంబైకి మళ్లించినట్లు తెలిపింది. సంబంధిత అధికారులు అవసరమైన భద్రతా నిబంధనలను పూర్తి చేసిన తర్వాత, విమానం సురక్షితంగా హైదరాబాద్‌కు చేరుకుందని వివరించింది. హైదరాబాద్ విమానాశ్రయాలకు ఇలాంటి బాంబు బెదిరింపులు రావడం ఇటీవల కాలంలో ఇది మూడోసారి. గత జూన్ నెలలో ఫ్రాంక్‌ఫర్ట్ నుంచి వస్తున్న లుఫ్తాన్సా విమానానికి కూడా ఇలాగే బాంబు బెదిరింపు రావడంతో దానిని వెనక్కి పంపించారు. అదే నెలలో బేగంపేట విమానాశ్రయానికి కూడా బెదిరింపు రాగా, అది నకిలీదని తేలింది.

## రెండు ప్రమాదాల్లో ఆరుగురు బలి



అతివేగంగా నడపడంతో ప్రమాదాలకు గురైనట్లు పోలీసులు చెబుతున్నారు. వివరాలివీ.. మైత్రి ట్రావెల్స్‌కు చెందిన ప్రైవేటు బస్సు హైదరాబాద్ నుంచి 33 మంది ప్రయాణికులతో శనివారం పుదుచ్చేరికి బయలు దేరింది. ఆదివారం తెల్లవారుజామున నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలం పేరాయిపల్లె మెట్ట వద్దకు రాగానే ఇద్దరు ప్రయాణికులు బహిర్భూమికి వెళ్లాలని డ్రైవర్‌ను కోరడంతో ఆయన బస్సును హైవే పక్కన నిలిపారు. ఇంతలో వెనుక నుంచి అతివేగంగా వచ్చిన లారీ.. బస్సును ఢీకొట్టింది. దీంతో బస్సులో వెనుక సీట్లలో కూర్చున్న పుదుచ్చేరికి చెందిన పి.హరిత(23), జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన గడ్డం బద్రీనాథ్ (25) అక్కడికక్కడే మృతి చెందారు. మరో తొమ్మిదిమంది గాయపడగా ఆళ్లగడ్డ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వీరిలో హైదరాబాద్‌కు చెందిన బండ్ల శ్రావ్య, రాయచోటికి చెందిన ఖాదర్‌వలీ, ఆశాబేగం, లారీ డ్రైవర్ సురేశ్ పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో నంద్యాల ఆసుపత్రికి తరలించారు. గడ్డం బద్రీనాథ్, హరిత స్నేహితులు. వీరు హైదరాబాద్‌లోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. పుదుచ్చేరిలో ఉన్న స్నేహితులను కలిసి.. అక్కడ విహార యాత్రకు వెళ్లాలని హైదరాబాద్ నుంచి మైత్రి ట్రావెల్ బస్సులో బయలుదేరారు. సీటు నంబరు ఎఫ్-6 బద్రీనాథ్‌కు, ఎఫ్-2 హరితకు రిజర్వ్ అయింది. అయితే తనకు రిజర్వ్ అయిన ఎఫ్-2 సీట్‌లో కూర్చోవాలని హరిత ఎఫ్-4 సీటులో కూర్చున్న హైదరాబాద్‌కు చెందిన నరసింహారెడ్డిని కోరింది. దీంతో ఇద్దరూ తమ సీట్లను ఎక్స్ఛేంజ్ చేసుకున్నారు. స్నేహితులిద్దరూ సమీపంలోని సీట్లలో కూర్చున్నారు. ప్రమాదంలో ఇద్దరూ మృతి చెందగా, నరసింహారెడ్డి ప్రాణాలతో బయటపడ్డారు. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలంలో హైవేపై ఆగి ఉన్న లారీని ఓ తుఫాన్(ట్రావెల్ కారు) వాహనం ఢీకొంది. ఈ ఘటనలో మధ్యప్రదేశ్‌కు చెందిన బోరో సింగ్ పవర్(60), విజయ్‌సింగ్ తోమర్(65), ఉషీర్‌సింగ్(62), సంతోషిబాయి(62) మృతి చెందారు. శకుంతల బాయి, సుమన్‌బాయి, సంతోషి బాయి, సావిత్రిబాయి, సహస్రబాయితో పాటు వాహన డ్రైవర్ సునీల్ సింగ్ పటేల్ తీవ్రంగా గాయపడ్డారు. వీరంతా మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ సమీప ఖండవ జిల్లా నేతన్య గ్రామానికి చెందినవారు. ఈ నెల 10న ఉత్తర, దక్షిణాది యాత్రల కోసం తుఫాన్ వాహనంలో బయలుదేరారు. నేపాల్, కాశీ, గోరక్‌పూర్, మధుబనీ, గయా పుణ్యక్షేత్రాలను దర్శించుకున్న తర్వాత శనివారం పూరి చేరారు. అక్కడ జగన్నాథుడిని దర్శించుకుని శ్రీశైలం వెళ్లేందుకు పయనమయ్యారు. శనివారం రాత్రి 2.30 గంటల సమయంలో కోటబొమ్మాళిలోని ఎత్తురాళ్లపాడు వద్ద హైవేపై ఆగిఉన్న లారీని వీరి వాహనం ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. వాహన డ్రైవర్ సునీల్ సింగ్ పటేల్ కారు వేగంగా నడుపుతుండగా.. నిద్ర ముంచుకురావడంతో అదుపు తప్పి లారీని ఢీకొన్నట్లు ప్రాథమిక సమాచారం. మధ్యప్రదేశ్ రాష్ట్ర ఆర్ఎస్ఎస్ ప్రతినిధుల సమాచారం మేరకు నరసన్నపేటలోని ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు స్పందించారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స చేయించడంతోపాటు అన్నపానీయాలు అందజేశారు. ఘటనపై మధ్యప్రదేశ్ సీఎంవో కార్యాలయం నుంచి ఆర్భర?ధా సీఎంవో కార్యాలయానికి సమాచారం వచ్చింది. దీంతో సీఎంవో కార్యాలయ అధికారులు జిల్లా ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీచేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని స్పష్టం చేశారు.

## స్పీకర్ నోటీసుల గడువు పూర్తి

కడియం శ్రీహరి స్వయంగా స్పీకర్‌ను కలిసి, సమాధానం ఇవ్వడానికి మరికొంత సమయం కావాలని కోరినట్టు తెలిసింది. అయితే ఆ అభ్యర్థనపై స్పీకర్ కార్యాలయం నుండి ఇప్పటివరకు అధికారిక స్పందన వెలువడలేదు. ఇక దానం నాగేందర్ కూడా స్పీకర్‌కు ఫోన్ ద్వారా గడువు పొడగించమని కోరినట్లు ప్రచారం జరుగుతోంది. శనివారం ఉదయం మంత్రుల నివాస సముదాయంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో నాగేందర్ సమావేశం కావడం, ఆ భేటీలో నోటీసులపై జరిగిన చర్చ రాజకీయంగా ఆసక్తిని రేకెత్తించింది. ఇద్దరు ఎమ్మెల్యేలకు ఇచ్చిన గడువు పూర్తవడంతో, స్పీకర్ తీసుకునే నిర్ణయంపైనే ఇప్పుడు సమస్త దృష్టి నిలిచింది. తదుపరి చర్యలపై అసెంబ్లీ వర్గాలు, రాజకీయ పర్యవేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## 3 ప్రభుత్వ రంగ బీమా సంస్థల విలీనం!

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని మూడు జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలను విలీనం చేయాలని గతంలో వచ్చిన ప్రతిపాదనలపై కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ మళ్లీ దృష్టి పెట్టింది. ఓరియంటల్ ఇన్సూరెన్స్, నేషనల్ ఇన్సూరెన్స్, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీలను ఒకే సంస్థగా విలీనం చేయడం గురించి పరిశీలిస్తున్నది. నిర్వహణ సామర్థ్యాన్ని, విస్తృతిని మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ కసరత్తు జరుగుతున్నదని విశ్వసనీయ వర్గాలు చెప్తున్నాయి. ఈ మూడు కంపెనీల ఆర్థిక స్థితిని స్థిరపరచడానికి కేంద్ర ప్రభుత్వం 2019-20, 2021-22 మధ్య కాలంలో రూ.17,450 కోట్లు సహాయం అందించింది. ఈ మూడు కంపెనీలను విలీనం చేయాలనే ప్రతిపాదన 2018-19 బడ్జెట్‌లో వచ్చింది. కానీ 2020 జూలైలో రూ.12,450 కోట్లు మూలధన సాయం అందించి, ఈ ప్రతిపాదనను ఉపేక్షించారు. ఈ సంస్థల ప్రస్తుత ఆర్థిక పరిస్థితి మెరుగుపడటంతో, విలీనం గురించి మళ్లీ ఆలోచిస్తున్నారు. మరోవైపు ఒక కంపెనీని ప్రైవేటీకరించడం గురించి కూడా పరిశీలిస్తున్నారు. బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) పరిమితిని 74 శాతం నుంచి 100 శాతానికి పెంచుతూ ఓ బిల్లును డిసెంబర్ 1 నుంచి ప్రారంభమయ్యే శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశం కనిపిస్తున్నది. జనరల్ ఇన్సూరెన్స్ బిజినెస్ (నేషనలైజేషన్) అమెండ్‌మెంట్ యాక్ట్‌కు 2021 ఆగస్టులో ఆమోదం లభించింది. బీమా కంపెనీల్లో కేంద్ర ప్రభుత్వానికి కనీసం 51 శాతం వాటా ఉండాలన్న నిబంధనను ఈ చట్టం తొలగించింది.

# భగవాన్ శ్రీ సత్య సాయి బాబా ఎఐ వీడియో పాటల ఆల్బమ్ విడుదల చేసిన ఎపి సిఎం చంద్రబాబు నాయుడు

## విడుదలైన కొన్ని నిమిషాల్లోనే వీడియోలు ప్రపంచవ్యాప్తంగా అత్యంత వైరల్‌గా మారి నివాళి అర్పించిన ఘనకీర్తి



హైదరాబాద్, నవంబర్ 22: సౌభాగ్య చిత్ర నిర్మించిన 'శ్రీ సత్య సాయి బాబా–మై లైఫ్ ఈజ్ మై మెసేజ్' ఆల్బమ్ కోసం హైదరాబాద్ కు చెందిన ఈస్ట్ ఎఫ్ఎక్స్ మీడియా కమ్యూనికేషన్ విభాగం మ్యూజిక్ ఎఫ్ఎక్స్ రూపొందించిన 'ఎఐ వీడియో పాటల ఆల్బమ్'ను పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో భగవాన్ శ్రీసత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు నాయుడు ప్రసంగిస్తూ ఆధ్యాత్మిక గురువు శ్రీసత్యసాయి బాబాను డిజిటల్ గా 'తిరిగి జీవం పోయడానికి' అధునాతన కృత్రిమ మేధస్సును ఉపయోగించి భారతదేశంలోని అతిపెద్ద సంగీత దిగ్గజాలు ప్రదర్శించిన భక్తి పాటలతో నవీకరించిన ఎఐ–సృష్టించిన వీడియో ఇమేజరీ అద్భుతంగా ఉందని కొనియాడారు. సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వాన్ని ఎలా కాపాడుకోగలదో చెప్పడానికి ఈ ప్రాజెక్టు ఒక అద్భుతమైన ఉదాహరణ అని ఆయన ప్రశంసించారు. 'ఇది సాంకేతికత, సంప్రదాయాల కలయికను ఉదహరిస్తుంది. ఆధునిక డిజిటల్ తరానికి కాలాతీత సందేశాలను అందుబాటులోకి తెస్తుంది' అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టును ప్రపంచంలోనే మొట్టమొదటి విజయంగా ఆయన అభివర్ణించారు. సత్య సాయి బాబాను ఎప్పుడూ చూడని యువతరానికి ఆయన ఉనికిని తెలియజేయడానికి, ఆయన ఆధ్యాత్మికను అనుభవించడానికి వీలు కల్పించిందన్నారు. ఈస్ట్ ఎఫ్ మీడియా కమ్యూనికేషన్ విభాగం మ్యూజిక్ ఎఫ్ఎక్స్ ప్రతినిధి నివేదిత సౌతేకల్ మాట్లాడుతూ 2011లో మరణించిన ఆధ్యాత్మిక గురువు భగవాన్ శ్రీసత్యసాయి బాబా దృశ్య ఉనికిని పునఃసృష్టించడానికి అత్యాధునిక ఎఐ సాంకేతికతను ఉపయోగించి రూపొందించిన ఈ మ్యూజిక్ వీడియో తన శత జయంతి వేడుకల సందర్భంగా ప్రారంభించిన కొన్ని గంటల్లోనే ప్రపంచవ్యాప్తంగా వ్యాపించిందన్నారు. ఇదొక ఆధునిక సాంకేతిక అద్భుతమని ఆమె వ్యాఖ్యానించారు. మొత్తం 14 ట్రాక్ ల ఆల్బమ్ సామాజిక మాధ్యమ వేదికలలో సమిష్టిగా మిలియన్ల వీక్షణలను సృష్టించాయని, వీక్షకులు ఈ అనుభవాన్ని 'బాబాను సజీవంగా చూడటం. అనేక ఏళ్ల తర్వాత ఆయన ఉనికిని అనుభూతి చెందడం'గా అభివర్ణించారు. ఈ ప్రాజెక్ట్ సాధారణంగా నెలల తరబడి సాంప్రదాయ వీడియో ప్రొడక్షన్ అవసరమయ్యే పనిని తీసుకుందని, ఎఐని ఉపయోగించి కొన్ని రోజుల్లోనే పూర్తి చేశామని తెలిపారు. 'టోక్యో నుండి టొరంటో వరకు, ముంబై నుండి మెక్సికో సిటీ వరకు, ఎవరైనా ఇప్పుడు ఈ పాటలను వారు ఇష్టపడే ప్లాట్ యాక్సెస్ చేయవచ్చు' అని ఆమె తెలిపారు. అన్ని ట్రాక్ %ఝుర్టఇ.ఱఅ/ఋఱఝుఝు% సైట్ పేరుతో ఉన్న ప్రత్యేక హబ్ ద్వారా కూడా అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సౌభాగ్య చిత్ర నిర్మాత కరటం రమేష్ సహ నిర్మాత వంశీ కరటం, క్రియేటర్ ప్రొడ్యూసర్ స్వప్నేష్ చింతల, మ్యూజిక్ ఎఫెక్ట్ బృందం సభ్యులు వైష్ణవి హైదనూరు, మహ్మద్ అన్వర్, నరేష్ శామర్థి తదితరులు పాల్గొన్నారు.



## బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన ఓయూ విద్యార్థి నేత బొల్లెపల్లి స్వామి గౌడ్

హైద్రాబాద్ (వాయిస్ టుడే): కాచిగూడలో ఏర్పాటు చేసిన బిసి జేఏసీ విస్తృత స్థాయి సమావేశంలో బిసి జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ , తెలంగాణ రాష్ట్ర బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ గా ఉస్మానియా యూనివర్సిటీ ముద్దు బిడ్డ అయిన పీహెచ్డీ రీసెర్చ్ స్కాలర్ బొల్లేపల్లి స్వామి గౌడ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనేక రాష్ట్ర స్థాయి ఉద్యమాలలో చాలా చురుకుగా స్వామి గౌడ్ పని చేసారు.తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి కేసులు కూడ ఎదుర్కొన్నారు.

విద్యార్థులకు ఫీజు రీయాంబర్స్ మెంట్ మరియు స్కాలర్షిప్ల కొరకు, నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్ల కొరకు పోరాడుతున్నారు. ఇటీవల గ్రూప్ - 2 రద్దు చేసిన పోరాటంలో కీలక పాత్ర పోషించాడు.అలాగే పోలీస్ ఏస్ఐ పరీక్షలో 8 మార్కులు, కానిస్టేబుల్ పరీక్షలో 22 మార్కులు కలుపాలని పోరాటం చేసి విజయం సాధించారు, అదేవిధంగా మెడికల్ డీమ్డు యూనివర్సిటీలు రాష్టంలో రాకుండ అడ్డుకొని బిసి,ఎస్సి, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు మెడికల్ సీట్లలో రిజర్వేషన్లు కోల్పోకుండా పోరాటం చేశారు.

రాష్ట్ర రాజకీయాలలో తనదైన ముద్ర వేసిన స్వామి గౌడ్. బీసీలకు విద్య, ఉద్యోగ మరియు రాజకీయాలలో 42 శాతం రిజర్వేషన్ల కొరకు నా చివరి రక్తం బొట్టు ఉన్నంత వరకు బీసీ జాతి కోసం పోరాటం చేస్తానాని బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ స్వామి గౌడ్ ప్రకటించారు.ఈ కార్యక్రమంలో తాళ్లూరి కౌశిక్, శ్రవణ్, అరవింద్, లక్ష్మణ్, సుభాష్, విగ్నేష్, గణేష్,సైదులు, శివ యాదవ్, లింగస్వామి, శ్రీకాంత్, రమేష్, లింగాల మహేష్, వెంకట్, రఘు, వంశీ, రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు రెండు లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్



కుత్బుల్లాపూర్ నవంబర్ 23( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో కెకెఎం ట్రస్ట్ చైర్మన్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన శ్రీనివాస్, షాధన్ మస్రత్, ఎ. సావిత్రి, తాసీన్ బేగం గతంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయానిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి తన నివాసం వద్ద రెండు లక్షల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు..

అనంతరం అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు..

ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... సిఎంఆర్ఆఫ్ ఆర్థిక సహాయం పేదలకు కొండంత అండగా మారిందాన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అలాగే మంత్రి దుద్ధిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో నియోజకవర్గంలో ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు. ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహ కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యనికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..



## ఎన్టీఆర్ నగర్ కమిటీ హాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు

కుత్బుల్లాపూర్ నవంబర్ 23( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ పరిధిలో ఎన్టీఆర్ నగర్ కమిటీ హాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు వారితోపాటు బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, దూలప్ప, తెలంగాణ సాయి, శివ శెట్టి,తిరుపతి యాదవ్ ,శివారెడ్డి, సుంకారి, చందు, విశ్వనాథ్, వీరాచారి, శివా నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## పిలిస్తే కాదు - తెలిస్తే రావాలి

### బీసీ ఉద్యమకారులకు ఆహ్వానం



హైదరాబాద్, నవంబర్ 24: బీసీలపై ప్రభుత్వం అవలంబిస్తున్న అన్యాయ విధానాలను నిరసిస్తూ, జీవో 46 అమలుపై ప్రభుత్వ వైఖరిని ఖండించేందుకు బీసీ సంఘాలు, కుల సంఘాల సమన్వయంతో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌కు బీసీ ఉద్యమకారులను పెద్ద ఎత్తున ఆహ్వానించారు. రాష్ట్ర బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ (BC JAC) చైర్మన్ ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో జరగనున్న ఈ సమావేశంలో బీసీ హక్కుల సాధనపై, రాబోయే ఉద్యమ కార్యక్రమాలపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. BC JAC స్టేట్ కన్వీనర్ డాక్టర్ కొండ దేవయ్య పటేల్, వివిధ బీసీ కుల సంఘాల ప్రతినిధులు, బీసీ యువజన నాయకులు పాల్గొననున్నారు. "42% బీసీ రిజర్వేషన్ కోసం ఏకం అవ్వాలి" అని నిర్వాహకులు పిలుపునిచ్చారు. మున్నూరు కాపు కుల సంఘాలు, బంధువులు, బీసీ నాయకులు అందరూ హాజరై రాబోయే మహా ఉద్యమ కార్యక్రమాలకు మద్దతు తెలపాలని కోరారు. రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ సమాజం ఏకతాటిపై రావాల్సిన అవసరాన్ని వారు స్పష్టం చేశారు.

సమావేశం వివరాలు

స్థలం: బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్, సూరవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియం హాల్ తేదీ: 24-11-2025 (సోమవారం) సమయం: ఉదయం 11 గంటలకు

నిర్వాహకులు: డాక్టర్ ప్రతాని రామకృష్ణ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు – బీసీ సాధికారత సంఘం

పొలస నరేందర్, అధ్యక్షులు – బీసీ సాధికారత సంఘం (ఉమ్మడి కరీంనగర్ జిల్లా, ఉత్తర తెలంగాణ)

డాక్టర్ కొండ దేవయ్య పటేల్, బీసీ JAC స్టేట్ కన్వీనర్

తెలంగాణ మున్నూరు కాపు సంఘం పటేల్స్ – రాష్ట్ర అధ్యక్షులు



## మరాఠీ మహాసంఘ్ తెలంగాణ ఆధ్వర్యంలో.. బిజెపి నేత రాంచందర్ రావు కు ఘన సత్కారం

హైదరాబాద్, నవంబర్ 23: బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ను మరాఠీ మహాసంఘ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి అభినందించారు. మరాఠీ మహాసంఘ్ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు మనోజ్ మొగల్గిద్ది, వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ దేశ్‌పాండే నేతృత్వంలో తెలంగాణ సారస్వత్ పరిషత్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాంచందర్ రావు ను పలువురు నేతలు, కార్యకర్తలు, అభిమానులు సన్మానించారు. మరాఠీ సాహిత్య పరిషత్, మరాఠీ గ్రంథ్ సంగ్రహాలయ, తత్వ ఆర్ట్స్, సోహం థియేటర్ మరియు ఇతర ప్రముఖ మరాఠీ సంస్థలు రాంచందర్ రావును ఆయన విశిష్ట ప్రజా సేవ మరియు సమాజానికి చేసిన కృషికి సంయుక్తంగా సత్కరించాయి. ఈ కార్యక్రమంలో బిజెపి గోల్కొండ జిల్లా అధ్యక్షుడు టి. ఉమా మహేంద్ర, బజరంగ్ సేన తెలంగాణ అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావుతో సహా అనేక మంది ప్రముఖులు, మరాఠీ సమాజానికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. శ్రీ మ్యూజికల్ గ్రూప్ నిర్వహించిన ఉత్సాహభరితమైన సంగీత కార్యక్రమంతో వేడుక ముగిసింది. వేడుకలకు పండుగ సాంస్కృతిక స్పర్శను జోడించిన శ్రావ్యమైన మరాఠీ మరియు హిందీ పాటలను ప్రదర్శించారు.

## నూతన వధూవరులకు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర –విజయలక్ష్మీ దంపతులు నూతన వధూవరులు కశ్యప్ భార్గవ–సుస్మిత కీర్తిలకు తమ ఆశీస్సులు అందజేశారు.హైదరాబాద్ వాస్తవ్యులు రౌతు కనకయ్య –సుధారాణి దంపతుల కనిష్ఠ పుత్రుడు కశ్యప్ భార్గవ,గనివాడ వెంకట శివసూర్య సుబ్రహ్మణ్య అప్పలనాయుడు–పద్మజ దంపతుల ఏకైక కుమార్తె సుస్మిత కీర్తిల పెళ్లి ఘనంగా జరిగింది.ఆంధ్రప్రదేశ్ రాజమండ్రిలోని బూరుగుపూడి ద్వారకామయి గార్డెన్స్ ఫంక్షన్ హాలులో శనివారం రాత్రి జరిగిన ఈ పెళ్లికి ఎంపీ రవిచంద్ర–విజయలక్ష్మీ దంపతులు హాజరై అక్షింతలు వేసి,పుష్పగుచ్ఛమిచ్చి నూతన వధూవరులు కశ్యప్ భార్గవ –సుస్మిత కీర్తిలను ఆశీర్వదించారు.అలాగే, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యులు సీ.విఠల్, కాంగ్రెస్ నాయకులు గాలి అనిల్, పోలీస్ అధికారి రామోజీ రమేష్, సీనియర్ జర్నలిస్ట్ చందు శ్రీనివాస్, ఎంపీ రవిచంద్ర అనుచరులు పాల్వంచ రాజేష్, సుంకర చిరంజీవి, నానబాల హరీష్ తదితరులు నూతన వధూవరులకు తమ ఆశీస్సులు అందజేశారు.



## వద్దిరాజు నిఖిల్ చంద్ర ఆశీస్సులు

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కుమారుడు నిఖిల్ చంద్ర చిన్నారులు సహస్రదేవి,నీతూదేవిల నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకకు హాజరై అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఎంపీ రవిచంద్ర సన్నిహితులు వనమాల ప్రవీణ్ కుమార్–రమాదేవి దంపతుల కూతుళ్లు సహస్రదేవి,నీతూదేవిల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం తుర్కయాంజల్ జే.వీ.స్వాగత్ కన్వెన్షన్ హాలులో ఆదివారం మధ్యాహ్నం ఘనంగా జరిగింది.ఈ వేడుకకు నిఖిల్ చంద్ర,జేన్నాయికోడే జగన్మోహన్,బండి సంజీవ్,ఎడ్ల రవి,చింతపండు మహేందర్, బండారు అనిల్,ఇమ్మడిశెట్టి మోహన్,జేన్నాయికోడే చంద్రశేఖర్,ఎర్రా సంజీవ్,గౌరవెల్లి నవీన్ తదితర ప్రముఖులు హాజరై అక్షింతలు వేసి సహస్రదేవి, నీతూదేవిలకు తమ ఆశీస్సులు అందజేశారు.వారి తల్లిదండ్రులు ప్రవీణ్ కుమార్–రమాదేవి, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.




## అంబేద్కర్ బ్రతికివుంటే బీసీలకు ఇంత అన్యాయం జరిగేదా: బీసీ విద్యార్థి జేఏసీ

హైద్రాబాద్ (వాయిస్ టుడే):బీసీ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక లా కళాశాల లోని అంబేద్కర్ విగ్రహానికి బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్ కొమ్మనబోయిన సైదులు యాదవ్ నాయకత్వం లో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ నిన్న ఇచ్చిన జీవో. 46 ను వెనక్కి తీసుకోని బీసీ లకు కామారెడ్డి డిక్లరేషన్ చట్టభద్దత కలిపించిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి అని వారు తెలిపారు.పంచాయతీ రాజ్ 2018 చట్టం ప్రకారం బీసీ లకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్ లు ఇవ్వడం చాలా అన్యాయం అని వారు తెలిపారు. బీసీ రిజర్వేషన్ 42% అంశం పై గౌరవ ముఖ్య మంత్రి అఖిల పక్ష రాజకీయ పార్టీలను ఢిల్లీకి తీసుకెళ్లి దేశ ప్రధాన మంత్రి కి, రాష్ట్రపతి కి వినతిపత్రం ఇవ్వాలి. ఇండియా కూటమి ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నాయకత్వం లో పార్లమెంట్ సమావేశాలలో ప్రైవేట్ బిల్లు పెట్టి, తీర్మానం ప్రవేశం పెట్టి చర్చ పెట్టాలి అని వారు తెలిపారు. తెలంగాణ లోని బీసీ విద్యార్థి లోకమంత బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణ ఉద్యమం తరహా లో ఉద్యమం చేయకపోతే మనకు విద్యా, ఉద్యోగం రంగాలలో 42% రిజర్వేషన్ అమలుకు నోచుకోము అని వారు తెలిపారు. బీసీ రిజర్వేషన్ ల పై పార్లమెంట్ సమావేశాలలో మాట్లాడక పోతే బీసీ ఓట్లతో గెలిచిన ఎంపీ లు అంతా రాజీనామాలు చేసి,బీసీ రిజర్వేషన్ 42% అమలు కోసం మళ్ళీ ఎన్నికలలో పోటీ చేయాలి అని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో బీసీ విద్యార్థి జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భారీ అశోక్, అధ్యక్షులు, అధికార ప్రతినిధులు చేరాల వంశీ, నూక మధు, విద్యార్థి నాయకులు భూషన్, కంబాలపల్లి మహేష్, శివ, నగేష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



## బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిర కార్యక్రమం

కుత్బుల్లాపూర్ నవంబర్ 23(వాయిస్ టుడే) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి శ్రీనివాస్ నగర్ ఫేస్-3 లో విశ్వ హిందూ పరిషత్ బజరంగ్ దళ్ వారి ఆధ్వర్యంలో హుతాత్మ దివాస్ సందర్భంగా రక్తదాన శిబిర కార్యక్రమం లో పాల్గొని రక్తదానం లో పాల్గొన్న వారికి సర్టిఫికేట్స్ అందజేసిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు రవీందర్,సురేష్,శ్రవణ్ బోస్,మహేష్,చంటి,సతీష్ చక్రవర్తి,జగదీశ్,పాపయ్య దొర,హర్ష తదితరులు పాల్గొన్నారు.



## సుచిత్ర ఎక్స్ రోడ్స్ ఫ్లైఓవర్ పనులు వెంటనే పూర్తి చేయాలి

### స్థానికుల డిమాండ్ మధ్య తక్షణ చర్యలు ప్రారంభం

కుత్బుల్లాపూర్ నవంబర్ 23(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని సుచిత్ర ఎక్స్ రోడ్స్ వద్ద మెట్రో సాధన సమితి ఆధ్వర్యంలో సుచిత్ర%-%మేడ్చల్ వరకు శాంక్షన్ అయి నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్ పనులు నిరవధికంగా నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేయగా, పనులు వెంటనే పునఃప్రారంభించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నాను. ఈ సందర్భంగా బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడగా, ఎం.పి వెంటనే కేంద్ర రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీ మాట్లాడి, ఫ్లైఓవర్ పనుల ఆలస్యంతో స్థానిక ప్రజలు ప్రతిరోజూ జాతీయ రహదారిపై ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలు మరియు ఇబ్బందులను వివరించారు. తదుపరి, నితిన్ గడ్కరీ మరియు ఈటల రాజేందర్ కలిసి ఎన్‌హెచ్ హైవే అధికారులు మరియు కాంట్రాక్టర్‌తో మాట్లాడి, సుచిత్ర%-%మేడ్చల్ హైవే రోడ్ మరియు ఫ్లైఓవర్ పనులను తక్షణమే వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు ఎం.పి తెలియజేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కట్టుబడి, ప్రతి అభివృద్ధి పనిని వేగంగా పూర్తిచేయించేందుకు కృషి చేస్తామని మెట్రో సాధన సమితి సభ్యులకు హామీ ఇచ్చిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.




## ఫ్రీ మెడికల్ క్యాంపు కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ నవంబర్ 23(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్పల్లి డబుల్ బెడ్రూం సముదాయంలో ఏబి హాస్పిటల్ మరియు నిత్య సాయి చారిటబుల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసుకున్న ఫ్రీ మెడికల్ క్యాంపు కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రతిఒక్కరు సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో తాజా మాజీ వైస్ చైర్మన్ పద్మా రావు, తాజా మాజీ కౌన్సిలర్ నర్సింగం భరత్ కుమార్, సీనియర్ నాయకులు సగ్గిడి శ్రీనివాస్ రావు, మునిసిపల్ బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ మైసిగారి శ్రీకాంత్, దుండిగల్ మునిసిపల్ వైస్ ప్రెసిడెంట్ శివ యాదవ్, నాయకులు వెంకటేష్ గౌడ్, రాజేష్, మరియు డాక్టర్ రఘు, హేమా రెడ్డి, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## సహకార భారతి-తెలంగాణ కార్యకర్తల రాష్ట్ర అభ్యస వర్గ

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట సహకార భారతి –తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో జరిగిన రాష్ట్ర స్థాయి కార్యకర్తల అభ్యస వర్గ ఆదివారం జరిగింది. మున్నూరుకాపు భవనంలో జరిగిన ఈ శిక్షణ శిబిరం లో సహకర రంగానికి సంబందించిన మూల చింతన సహకార చట్టాలు , సహకార సంఘాల నిర్మాణం, అడ్మినిస్ట్రేషన్, సమస్యలు, పరిష్కారాలు, అభివృద్ధి, గురించి అవగాహన కల్పించారు. దాదాపు 33 జిల్లాల నుండి 150 మందికి పైగా కార్యకర్తలు పాల్గొన్న ఈ సమావేశంలో సహకార భారతి చేస్తున్న చేయవాలిసిన పనుల గూర్చి తెలియజేసారు. జిల్లా రాష్ట్ర స్థాయి ప్రముఖ్ లు శ్రీ దీపక్ చౌరసియా, శ్రీ అడ్డురీ శ్రీనివాస్ రావు, శ్రీ అన్నదానం సుబ్రమణ్యం, శ్రీమతి సరలదేవి, శ్రీ వెంకటరెడ్డి dco, పాల్గొని అనేక సూచలను చేశారు. ప్రాంత అధ్యక్షులు శ్రీ యెక్కటి ఉపేందర్ రెడ్డి, మరియు ప్రధాన కార్యదర్శి శ్రీ నాగ్గిళ్ల కుమారస్వామి, గారు మాట్లాడుతూ సహకార సూత్రాలు చట్టాలు వార్షిక కార్యక్రమాలు వాటి అభివృద్ధి తెలియజేసారు. ఈ శిబిరంలో ప్రాంత అధికారులు శంకరయ్య, విట్టలయ్య, పాండు రంగారెడ్డి, సుమంత్, బలరాజ్, రామదేవి, దీప మల్లేష్, యాదగిరి, సత్యనారాయణ, కోదండ రామయ్య, తదితరులు పాల్గొన్నారు.






# శరీర దారుఢ్యానికి కరాటే శిక్షణ: జయంత్ రెడ్డి

**మానసికోల్లానికి కరాటే దోహదం: వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి**

**లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ కోసం కరాటే విద్యార్థులతో ప్రదర్శనలు**

**సందడిగా మారిన సరూర్‌నగర్ స్టేడియం**

ఎల్బీనగర్, వాయిస్ టుడే: శరీర ధారడానికి, మానస కోల్లాసానికి కరాటే శిక్షణ ఎంతగానో దోహదపడుతుందని కరాటే గ్రాండ్ మాస్టర్ ఎం.జయంత్ రెడ్డి అన్నారు. విజన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం కోసం సుమారు 1200 మంది కరాటే విద్యార్థినీ విద్యార్థులతో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులు జయంత్ రెడ్డి, బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి తదితరులు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే శిక్షణ పొందిన వందలాది మంది విద్యార్థినీ విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించి వివిధ హోదాల్లో స్థిరపడ్డారని తెలిపారు. కరాటే శిక్షణ మానసిక ప్రశాంతతతో పాటు క్రీడా రంగాల్లో రాణించేందుకు ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. కరాటే విద్యార్థినీ విద్యార్థులు, మాస్టర్లు ఏకకాలంలో ప్రదర్శనలు నిర్వహించి రికార్డును సృష్టించారు. అనంతరం కరాటే రంగంలో విశేష సేవలందిస్తున్న గ్రాండ్ మాస్టర్లను, సీనియర్ మాస్టర్లను, అతిథులను నిర్వాహకులు శాలువలు, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. విజన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ నిర్వాహకులు విఠల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బొల్గం యశ్పాల్ గౌడ్, నరేష్ యాదవ్, సీనియర్ మాస్టర్లు ఆర్కే.కృష్ణ, గజేందర్, అబ్దుల్ ఖలీల్, ఇక్బాల్, డి.రాము, శ్రీధర్, వేలాదిమంది కరాటే విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మహదేవపురం రెడ్డి సోదర సోదరీమణుల ఆత్మీయ సమ్మేళన ఆహ్వానం

కుత్బుల్లాపూర్ నవంబర్ 23(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం 125 డివిజన్ పరిది లోని మహదేవపురం బ్రైట్ విల్లే స్కూల్ గ్రౌండ్ మహాదేవపురం కాలనీలో మహదేవపురం రెడ్డి సోదర సోదరీమణుల ఆత్మీయ సమ్మేళన ఆహ్వాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పగడి శంకర్ రెడ్డి,పగడి మహేంద్ర రెడ్డి,దెండుమళ్ళ ఇంద్రసేన రెడ్డి,సంజీవ రెడ్డి,సిద్ధనోళ్ల,సంజీవ రెడ్డి,పున్నా రెడ్డి,బొంగునూరి కిషోర్ రెడ్డి,కరుమురి వెంకట్ రెడ్డి,వై ఈశ్వర్ ప్రసాద్ రెడ్డి ,జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని మొదలుపెట్టారు.రెడ్డి సోదర సోదరీమణుల ఆత్మీయ సమ్మేళనం అనేది సామాజికంగా ఒకరినొకరు కలుసుకోవడానికి, స్నేహ సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి ఒక అవకాశంగా పరిగణించవచ్చు. రెడ్డి సంఘానికి ఏమైతే సమస్యలు అవసరం ఉన్నాయో మనమందరం కూడా ఏకగ్రీవంగా ఒకే తాటిపై ఉంటూ పరిష్కరించు కునేందుకు అందరం కూడా పని చేసుకోవాలి.ఈ కార్యక్రమానికి విచ్చేసిన రెడ్డి సోదరి సోదరీమణులకు పిల్లలకు పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేయగా అలగే సంస్కృతిక కార్యక్రమాలు ఆత్మీయ విందు భోజనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులుగా:కె. వెంకటరెడ్డి,గౌరవ సలహాదారులుగా:వై. యాదగిరి రెడ్డి,డి. నాగేశ్వర్ రెడ్డి,సి. రాజేందర్ రెడ్డి, ఎస్. సంజీవ రెడ్డి ఈ. ప్రభాకర్ రెడ్డి ,ప్రెసిడెంట్ గా,డి. జగదీశ్వర్ రెడ్డి ,వైస్ ప్రెసిడెంట్లుగా ,బి. నరేందర్ రెడ్డి, జి. కిష్టారెడ్డి వి. రమణ రెడ్డి, కె. సందేశ్ రెడ్డి,జనరల్ సెక్రటరీగా పి. రామచంద్ర రెడ్డి ,ట్రెజరర్ గా,డి మహేశ్వర్ రెడ్డి,జాయింట్ సెక్రటరీలుగా,పి. వెంకట్ రెడ్డి, జి. దేవేందర్ రెడ్డి, పి. రామకృష్ణారెడ్డి ఎస్ వి సురేష్ రెడ్డి,కమిటీ సభ్యులుగా,డి. మల్లారెడ్డి, కే. రవీందర్ రెడ్డి, వి. భూపాల్ రెడ్డి, వై. శ్యామ్ సుందర్ రెడ్డి, ఎం. వెంకట్ రెడ్డి, వి. వెంకట్ రెడ్డి, ఏ. వెంకట నారాయణ రెడ్డి, ఎం. శ్రీనివాస్ రెడ్డి, ఆర్. నరేందర్ రెడ్డి. ఎం. నర్సీ రెడ్డి.కుటుంబ సభ్యులు, మహిళలు, రెడ్డి కుల బాంధవులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న అనిల్ కుమార్ యాదవ్



శేరిలింగంపల్లి, నవంబర్ 23 (వాయిస్ టుడే): శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మసీద్ బండా లో మారబోయిన కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడి పూజ ఘనంగా నిర్వహించారు. పూజ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ... స్వామివారి పడిపూజలో పాల్గొనడంతో మనసుకు ఎంతో ప్రశాంతత లభించిందని అన్నారు. అయ్యప్ప స్వామి కృప ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని, అందరు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో జీవించాలని అయ్యప్ప స్వామిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, అయ్యప్ప భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.






# కాంగ్రెస్ తప్పుడు విధానాలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేయాలి: ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

ఖమ్మం, (వాయిస్ టుడే ) నవంబర్ 23 కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న తప్పుడు విధానాలు, అమలు చేయని వాగ్దానాలపై ప్రజలు తిరుగుబాటు ప్రారంభించాల్సిన సమయం వచ్చిందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. ఖమ్మం తెలంగాణ భవన్‌లో దీక్షా దివస్ సన్నాహాక సమావేశం ఆదివారం జరిగింది. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ప్రతి అంశంలో వైఫల్యం చెందిందన్నారు. కాంగ్రెస్ అసమర్థ పాలన పట్ల విసుగు చెందిన ప్రజల తిరుగుబాటు ఖమ్మం నుంచే ప్రారంభమవుతుందని ఆయన అన్నారు. 2009 నవంబర్ 29న మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేపట్టిన తెలంగాణ కోసం చారిత్రాత్మక పోరాటమైన లి"దీక్షా దివస్"లిను మరోసారి ప్రజల ముందుకు తీసుకురావడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని ఎంపీ రవిచంద్ర తెలిపారు. ఈనెల 29న జరగనున్న దీక్షా దివస్ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను ఆయన కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ నాయకులు చేసిన మోసం ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చిన ఎంపీ రవిచంద్ర, బెదిరింపులు, తప్పుడు కేసులు పెట్టినా భయపడకుండా బీఆర్ఎస్ శ్రేణులు సంఘటితంగా ముందుకు సాగాలని సూచించారు.

పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో ఖమ్మం సాధించిన విజయాలను గుర్తుచేస్తూ, పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని ఆయన సూచించారు. సమావేశంలో కార్యకర్తలు "జై తెలంగాణ", "బీఆర్ఎస్ జిందాబాద్", "కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి" నినాదాలతో ఉత్సాహాన్ని ప్రదర్శించారు. సమావేశంలో కూరాకుల నాగభూషణం, లింగాల కమల్ రాజ్, ఉప్పల వెంకటరమణ, పగడాల నాగరాజు, సుబ్బారావు, పగడాల నరేందర్, బెల్లం వేణు, ఖమర్, తిరుమల్, తాజొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఉన్నతి – తెలంగాణ ప్రగతి చీరల పంపిణీ

## మహిళా ఉన్నతి - తెలంగాణ ప్రగతి చీరల పంపిణీ



చిగురుమామిడి (వాయిస్ టుడే): తెలంగాణ ప్రభుత్వంపై ఎల్లప్పుడూ ఆడబిడ్డల ఆశీర్వాదం ఉండాలని ఆకాంక్షిస్తూ, 18 సంవత్సరాలు నిండిన రాష్ట్రంలోని ప్రతి మహిళకు నాణ్యమైన సిరిసిల్ల చీరలను మహిళ ఉన్నతి – తెలంగాణ ప్రగతి పథకం ద్వారా అందిస్తున్నామని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలిపారు.

ఆయన ఆదివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని మహాలక్ష్మి గార్డెన్స్‌లో నిర్వహించిన ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వేలాది మంది మహిళలు హాజరైన ఈ కార్యక్రమంలో మంత్రి స్వయంగా బొట్టు పెట్టి చీరలను అందించారు. అనంతరం తొమ్మిది మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు కూడా పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ అశ్వినీ తానాజీ వకడే, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. సిరిసిల్లలో తయారైన నాణ్యమైన చీరలను ఇంటింటికీ వెళ్లి మహిళా సంఘాల నాయకులు బొట్టు పెట్టి అందించాలని సూచించారు. మహిళలు ఐక్యంగా ఉండడం ద్వారా సమాజం, కుటుంబం మరింత బలపడతుందని, ప్రభుత్వంపై మహిళల ఆశీర్వాదమే రాష్ట్రాభివృద్ధికి పునాది అవుతుందని తెలిపారు. గత పది సంవత్సరాలుగా మహిళలకు వడ్డీలేని రుణాలు అందలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సున్నా వడ్డీ రుణాలను ప్రారంభించామని చెప్పారు. మహిళా సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, బస్సులు వంటి పథకాలు అమల్లో ఉన్నాయని వివరించారు.

రైతుల ధాన్యం కొనుగోలు, అమ్మ ఆదర్శ పాఠశాలలకు మౌలిక వసతులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ?500కి గ్యాస్, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ వంటి సంక్షేమ పథకాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని చెప్పారు. చదువే కుటుంబాలను ఆర్థిక–సామాజికంగా ఉన్నత స్థానాలకు తీసుకెళ్తుందని తాజా సర్వేల్లో స్పష్టమైందని మంత్రి పేర్కొన్నారు. మహిళలు తమ పిల్లలను ఉన్నత విద్యలవైపు ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ నియోజకవర్గానికి మొత్తం 35 వేల ఇళ్ళు మంజూరు అయ్యాయని, నిర్మాణం చివరి దశలో ఉన్నాయని, త్వరలో మరో 35 వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాబోతున్నాయని తెలిపారు. మహిళా సంఘాల కోసం భూమి ఉన్న వారికి భవనాల నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, తహసీల్దార్ మద్దసాని రమేష్, ఎంపీడీవో విజయ్ కుమార్, ఐకెపి ఏపీఎం శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గందె రజిత, ఐకెపి సీసీలు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు%–%కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీ అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన మహాత్మా నగర్

### శ్రీ విద్యారణ్య భారతి స్వామి కరకమలములతో ఘనంగా యంత్ర ప్రాణ ప్రతిష్ట వేడుక.

తిమ్మాపూర్,నవంబర్ 23(వాయిస్ టుడే):మండలంలోని మహాత్మా నగర్ గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. అయ్యప్ప దేవాలయ ప్రతిష్ట మహోత్సవ వేడుకల్లో భాగంగా గత రెండు రోజుల నుండి వేదమూర్తి బ్రహ్మశ్రీ జక్కి కృష్ణావధాని, గురుస్వామి కావేటి పరమేశ్వర స్వామి ల మార్గనిర్దేశం,పర్యవేక్షణలో వేద పండితుల మంత్రోచ్ఛారణలతో, హోమ యజ్ఞాది పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తకంగా నిర్వహించారు.దేవాలయ స్థాపనలో భాగంగా శ్రీ శ్రీ హరి హర పుత్ర ధర్మ శాస్తా (అయ్యప్పస్వామి),గణపతి, సుబ్రహ్మణ్య,నాగేంద్ర,పార్వతీదేవి, నవగ్రహ దేవత విగ్రహాల ప్రతిష్ట లతోపాటు శిఖరధ్వజ,మహా కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమాలు కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి సువర్ణ కరకమలములతో యంత్ర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట,కళాన్యాసములు,శాంతి పౌష్టిక,యంత్ర వాహనములు, జయాది హోమము,బలి ప్రధానము, పూర్ణాహుతి,మహా కుంభాభిషేకం, అలంకరణ,హారతి,మంత్ర పుష్పమలను చేపట్టారు.



## ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి నవంబర్ 23: మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టగా ఆదివారం మండలంలోని కేంద్రం లో ఏఎంసి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వివరించారు.ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి పేరిట చీరలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి చీరలు ఇస్తామని స్పష్టం చేశారు. మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంభలక్ష్మి రాజం, పిట్టల రమేష్, నల్లమోహన్, ధ్యావ మహిపాల్ రెడ్డి, బోయిని పరుశురాం, అమ్మి గల్ల గోపాల్, కన్నం రాజు, మెరుపుల జలంధర్, బొజ్జ మహేందర్, బోయినీ మల్లేశం, అనంతుల సాయి కృష్ణ, బోయిని మల్లేశం తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అధికారులు ఉన్నారు.

## నెంబర్ 46 జీవోను దహనం చేసిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు



కరీంనగర్,నవంబర్ 23(వాయిస్ టుడే):బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో నెంబర్ 46 జీవో పత్రాలను తెలంగాణ చౌక్ లో దహనం చేశారు.అనంతరం మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిన్న 22వ తేదీన జీవో నెంబర్ 46 ను తీసుకొచ్చింది.ఈ జీవో బీసీలకు రాజకీయ ఉరితాడు లాంటిది,ఈ బీసీ వ్యతిరేక జీవో రావడానికి ప్రధాన కారణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర ఫలితమే.ఈ బీసీ వ్యతిరేక జీవో నెంబర్ 46 తక్షణమే రద్దు చేయాలని వారు ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.డిసెంబర్ లో జరిగే పార్లమెంట్ సమావేశాలలో అఖిలపక్ష నేతలు 42 శాతం రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్రపతితో బిల్లు ఆమోదించేల చూడాలని లేని తరుణంలో ఢిల్లీలో 8వ తేదీన ధర్నా 9వ తేదీన వేలాది మందితో పార్లమెంటు ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతున్నామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మంతెన కిరణ్,కార్యదర్శి వాయిల రాజ్ కుమార్ బిసి బిసి యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ ,కుసుంబ ఆదర్శ్ , మంద వెంకన్న,తాడూరి కృష్ణ, గంగిపల్లి సతీష్,బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## స్మార్ట్ ఫోన్ ఉన్నవారు ఫిర్యాది చేయవచ్చు..!

### మున్సిపల్ కమిషనర్ కలెక్టర్ అరుణాశ్రీ



పెద్దపల్లి జిల్లా: నవంబర్ .23 (వాయిస్ టుడే) గోదావరిఖని: మున్సిపల్ సేవలకు సంబందించి తమ సమస్యలు పరిష్కరించుకోవడానికి నగర ప్రజలు కాల్ సెంటర్ , ఆన్ లైన్ సదుపాయాలను ఉపయోగించుకోవాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. పారిశుద్ధ్య%శీ% , రోడ్లు , కాలువల సమస్యలు , నీటి సరఫరా , వీధి దీపాలు వెలగకపోవడం , తదితర అన్ని మున్సిపల్ సేవలకు సంబందించి ప్రజలు కార్యాలయానికి వచ్చి ధరఖాస్తు సమర్పించవలసిన అవసరం లేకుండా కాల్ సెంటర్ , ఆన్ లైన్ లో తమ ఫిర్యాదులను నమోదు చేయడంతో పాటు పరిష్కార స్థితిని కూడా తెలుసుకునే సౌలభ్యం ఉందని అన్నారు. స్మార్ట్ ఫోన్ ఉన్న వారు ప్లే స్టోర్ నుండి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ “సిటిజెన్ బడ్డీ యాప్ “ డౌన్ లోడ్ చేసుకొని అందులో ఫిర్యాదు నమోదు చేయవచ్చని అలాగే వెబ్ సైట్ htpp:// egovindia.in%లోని గ్రీవెన్స్ పేజీ లో కూడా తమ ఫిర్యాదు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. టోల్ ఫ్రీ ఫోన్ నెంబర్ 14420 కు ఫోన్ చేయడం ద్వారా కూడా ఫిర్యాదు నమోదు చేసుకునే సౌలభ్యం ఉన్నదని, అంతేకాకుండా రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయం లోని కాల్ సెంటర్ కు నేరుగా టోల్ ఫ్రీ నెంబర్ 18004257062, 1800 4258 927 లకు లేదా ఫోన్ నెం . 960 3666444 , 9392483959 ( కంట్రోల్ రూమ్ ) లకు కు ఫోన్ చేస్తే ఫిర్యాదు స్వీకరించి నమోదు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. కావున ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని మెరుగైన మున్సిపల్ సేవలను పొందాలని అమె కోరారు.

## ఆదర్శ పొరుగు - ఆదర్శ సమాజం

### దేశవ్యాప్తంగా జమాతే ఇస్లామి హింద్ పది రోజుల ఉద్యమం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 23: సమాజంలో సఖ్యత, సత్సంబంధాలు, మానవతా విలువలను పెంపొందించేందుకు జమాతే ఇస్లామి హింద్ దేశవ్యాప్తంగా పది రోజుల పాటు ‘ఆదర్శ పొరుగు %–% ఆదర్శ సమాజం’ పేరుతో ప్రత్యేక ఉద్యమాన్ని ప్రారంభించింది. మన చుట్టూ ఉన్న వారితో మంచితనంతో వ్యవహరించడం, అదే నిజమైన దైవభక్తి అనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి చాటిచెప్పాలని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రుద్రంపూర్, రామవరం జమాత్ అధ్యక్షుడు అబ్దుల్ మాజిద్ రబ్బానీ, సభ్యులు అబ్దుల్ బాసిత్, రహ్మతుల్లాహ్ హుస్సేనీ, అజ్మత్, మదార్ తదితరులు మాట్లాడుతూ మానవులందరి సృష్టికర్త ఒక్కరేనని, అందరూ ఆయన దాసులేనని, సమాజంలో ఏ వ్యక్తికీ కష్టం, నష్టం వాటిల్లకుండా చూసుకోవాలని, ఖురాన్ బోధనల ద్వారా



మానవుల మధ్య సత్సంబంధాలను బలోపేతం చేయడమే ఉద్యమం లక్ష్యమని చెప్పారు. కులమతాలకు అతీతంగా ఒకరి పండుగలు, పర్వదినాలను మరొకరు గౌరవించుకోవడం, పరస్పరం సహాయ సహకారాలు అందించుకోవడం ద్వారా సమాజంలో శాంతి, సౌహార్ద వాతావరణాన్ని నెలకొల్పడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జమాత్ సభ్యులతో పాటు వివిధ పత్రికల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో సెస్ హెల్పర్ల నిరసన

### ఆరో రోజు కొనసాగిన హెల్పర్ల నిరసన

### నేడు పనిచేస్తూనే జిల్లా కేంద్రం లో సమ్మె చేయనున్న హెల్పర్లు



బోయినపల్లి నవంబర్ (వాయిస్ టుడే ప్రతినిధి) 23: సిరిసిల్ల జిల్లా సేస్ పరిధిలో పనిచేస్తున్న కార్మికులకు శ్రమ దోపిడి పేరుతో పాటు వెట్టి చాకిరీ చేస్తూ మొండి వైఖరిగా ప్రవర్తిస్తున్న పాలకవర్గం తీరును నిరసిస్తూ బోయినపల్లి మండల సెస్ హెల్పర్లు ఆరు రోజులుగా తమ విధులలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో మొత్తం 147 మంది సెస్ లో హెల్పర్ లు విధులు నిర్వహిస్తున్నారు . 2018లో వి డబ్ల్యు నుండి విలీనం చేస్తూ హెల్పర్లుగా 147 మందిని పర్మనెంట్ చేయగా 2020లో ప్రమోషన్ డిక్లేర్ గాగా ఇప్పటివరకు ప్రమోషన్లు ఇవ్వకపోవడంతో అసిస్టెంట్ హెల్పర్ నుండి హెల్పర్ గా చేయాలని పలుమార్లు విన్నవించుకున్న ఇప్పటివరకు చేయకపోవడంతో బోయినపల్లి మండలం లోని సెస్ హెల్పర్లు గత ఆరు రోజులుగా నల్ల బ్యాడ్జీలతో విధులు నిర్వహిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం జిల్లాలో చేపట్టబోయే నిరసనకు విధులు నిర్వహిస్తూనే నిరసన కార్యక్రమంలో పాల్గొంటామని తమను వెంటనే హెల్పర్ లు గా ప్రమోషన్ కల్పించాలని కోరారు. బాగా బోయినపల్లి మండలంలో ఇప్పటివరకు ఇద్దరు విధులలో విద్యుత్ ఘాతంతో మృతి చెందగా ఒకరికి తీవ్ర గాయాలై వికలాంగుడు అయినట్లు తెలిపారు.



## బోయినపల్లి మండల జెసిబి యూనియన్ అధ్యక్షులుగా సంబ లక్ష్మి రాజం

బోయినపల్లి నవంబర్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి) : బోయినపల్లి మండల జెసిబి యజమానులు ఆదివారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సంభలక్ష్మరాజం, ఉపాధ్యక్షులుగా కొండం శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా డబ్బు సృజన్ రెడ్డి, కోశాధికారిగా బండారి నవీన్, సంయుక్త కార్యదర్శిగా ఓల్లెపు రాజ్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు యూనియన్ సభ్యులు తెలిపారు



## ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన గ్రామ నాయకులు

బోయినపల్లి నవంబర్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి): మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టగా ఆదివారం మండలంలోని కోరెం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వివరించారు.ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి పేరిట చీరలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి చీరలు ఇస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అధికారులు ఉన్నారు

## నూతన డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యంకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు

కరీంనగర్,నవంబర్ 23(వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ నూతన అధ్యక్షులుగా నియమితులైన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్ పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే నివాసంలో చిత్రపటం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్.ఎస్.యు.ఐ,యూత్ కాంగ్రెస్ స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నేతగా పనిచేసిన మేడిపల్లి సత్యం అనతి కాలంలోనే ప్రజల మన్ననలు పొంది,ఎమ్మెల్యేగా ఎన్నికైన డాక్టర్ మేడిపల్లి సత్యం చొప్పదండి నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండడమే కాకుండా నియోజకవర్గ కార్యకర్తల కష్ట సుఖాలను పంచుకోవడంలో ముందుంటున్నాడు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో జిల్లా మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గారితో పాటు కాంగ్రెస్ పార్టీ పెద్దలందరి ఆశీస్సులతో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులవడం హర్షించదగ్గ విషయమని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్,కాంగ్రెస్ నాయకులు నూనె గోపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్,గంగాధర మండల కాంగ్రెస్ అధ్యక్షులు పురుమళ్ళ మనోహర్,కోల ప్రభాకర్,బైరిశెట్టి సంపత్,కుంభాల రాజకుమార్,దొంతి గోపి పాల్గొన్నారు.





## అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తాం

**కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే దిశగా చర్యలు**

**గ్రామ గ్రమాన ఇంద్రమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం**

**జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శేట్కార్**

వాయిస్ టుడే సంగారెడ్డి జిల్లా ఝరాసంగం నవంబర్ 23 జహీరాబాద్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో జహీరాబాద్ నియోజకవర్గ గ్రామాల స్వయం సహాయక సభ్యులకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శేట్కార్ ,యన్.గిరిధర్‌రెడ్డి కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాబోయే రోజుల్లో మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు.అంతే కాకుండా మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని సంక్షేమ పథకాలను త్వరలోనే అమలుపరిచేందుకు రేవంత్ సర్కార్ కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ టిజిఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్,సిడిసి చైర్మన్ ముబీన్,కాంగ్రెస్ పార్టీ ఆయా మండల అధ్యక్షులు హన్మంతరావు పాటిల్ నర్సింహారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హర్షద్,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి,మాజీ జెడ్పీటీసీ భాస్కర్ రెడ్డి,సీనియర్ నాయకులు శుక్లవర్ధన్ రెడ్డి మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి విక్రయిస్తున్న ఇద్దరి అరెస్ట్

రామకృష్ణాపూర్ నవంబర్ 23 (వాయిస్ టుడే): రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరినీ అరెస్టు చేసినట్లు మందమర్రి సి.ఐ శశిధర్ రెడ్డి తెలిపారు. ఆదివారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అయిన వివరాలు వెల్లడించారు. మందమర్రి ఎస్సై రాజశేఖర్, రామకృష్ణాపూర్ పోలీస్ సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా సింగరేణి ఏరియా ఆస్పత్రి వద్ద రామకృష్ణాపూర్ కు చెందిన పృథ్వీతేజ ,మంచిర్యాలకు చెందిన ఎస్.కె గౌసియా అనే ఇద్దరు అనుమానాస్పదంగా కనిపించారు. వారిని తనిఖీ చేయగా150 గ్రాముల గంజాయి లభించింది. నిందితుల వద్ద 1500 ,ఒక మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు. అనంతం జరిపిన విచారణలో నిందితురాలు ఎస్.కె గౌసియా మహారాష్ట్రలోని బల్లార్షా రైల్వే స్టేషన్ వద్ద గంజాయిని కొనుగోలు చేసి ఇక్కడ పృథ్వీతేజకు విక్రయిస్తున్నట్లు నిందితులు అంగీకరించారు. యువత భవిష్యత్తును నాశనం చేసే గంజాయి,డ్రగ్స్ విక్రయాలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని, ఎవరైనా గంజాయి కొనుగోలు చేసిన విక్రయించిన చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

## అంబేద్కర్ ఆశయాలు కొనసాగించడం మన కర్తవ్యం

**అంబేద్కర్ త్యాగ ఫలితంగానే రాజకీయ పదవులు**

**బోడుప్పల్లో 353వ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు జ్ఞానమాల.**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్.**




బోడుప్పల్ (వాయిస్ టుడే న్యూస్) నవంబర్ 23 : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 353వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన వజ్రేష్ యాదవ్ ను అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ, ఈ దేశంలోని అన్ని వర్గాలకు హక్కులు, ఆత్మగౌరవం కావాలని దానికి భారత రాజ్యంగమే ఏకైక మార్గమని బలంగా వాదించి, తన జీవితాన్ని త్యాగం చేసి మహెూన్నత రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని, నేడు భారతదేశంలో ప్రజలే పాలకులుగా ప్రజాస్వామ్యం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి,కీసర గుట్ట డైరెక్టర్ రాపోలు శంకరయ్య, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు బొమ్మకు కళ్యాణ్, సుమన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాన గళ్ళయాదగిరి,జై రాములు, రాపోలు ఉపేందర్, రాపోలు రామ స్వామి, తెలంగాణ రాష్ట్ర భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మందుల సూర్య కిరణ్, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సెక్రటరీ ఇటుకల రవీందర్, అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు వడ్డే ఎల్లన్న రాపోలు వెంకటేష్, గరుగుల యాకయ్య, చిల్ల అంజయ్య యేసు రాజు సవరపు బయన్న తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి మహిళలు ఆర్థికంగా ఎదగడానికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తాం





**మంత్రి పొన్నం ప్రభాకర్**

**మహిళా సమైక్యకు సమీకృత మార్కెట్ ఏర్పాటు**

వాయిస్ టుడే ప్రతినిధి నవంబర్ 24 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు మండలంలోని మండల మహిళా సమైక్య సంఘాలకు మహిళలకు కోటి మంది మహిళలకు ప్రభుత్వం చీర రూపంలో సారెను పంచే కార్యక్రమాన్ని ఈరోజు ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వం కోటి మంది మహిళలకి అందిస్తున్న సారే లు గ్రామగ్రామాన పండగ వాతావరణంలో పంపిణీ జరుగుతుంది. హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో కోహెడ, చిగురు మామిడి, సైదాపూర్, ఎల్కతుర్తి భీమదేవరపల్లి,అక్కన్నపేట, హుస్నాబాద్ మండల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాల్లో ఆడపడుచులకు బొట్టు పెట్టి ప్రభుత్వం అందిస్తున్న సారే ను సోదరుడి లాగ అందించారు. గతంలో ఇచ్చిన చీరల కన్నా ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న ఇందిరా మహిళా శక్తి చీరలు చాలా బాగున్నాయని సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఉక్కు మహిళా ఇందిరా గాంధీ జయంతి నుండి మహిళలకు మహిళా సంఘాల చేత 18 సంవత్సరాల పైబడిన ప్రతి మహిళకు ఇంటింటికి వెళ్ళి బొట్టు పెట్టీ సారే (చీర) అందిస్తున్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని గౌరవెల్లి ప్రాజెక్ట్ కు సుప్రీం కోర్టు లో ఉన్న కేసు అడ్డంకులు తొలగాయని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. కాలువల భూసేకరణకు రైతులు మద్దతు తెలపాలని త్వరలోని కాలువల తవ్వకాలు ప్రారంభించి హుస్నాబాద్ ప్రాంతాన్ని సస్య శ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. హుస్నాబాద్ అమరవీరుల స్థూపం వద్ద శిల్పారామం మాదిరి 10 ఎకరాల్లో మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేసి అన్ని రకాల వస్తువులు అమ్ముకోవచ్చన్నారు.మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందనీ .10 సంవత్సరాలుగా గత ప్రభుత్వం లో ఒక్క కొత్త రేషన్ కార్డు రాలేదనీ, దొడ్డు బియ్యం తినే పరిస్థితి లేదనీ విమర్శించారు.ప్రజా పాలన ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశామని, సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,500 కి గ్యాస్ అందిస్తున్నామని ,తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడికి వెళ్లాలన్న ఆర్టిసిల్ మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారన్నారు. తమ ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా మహిళలకు మహిళా క్యాంటీన్ లు సోలార్ పవర్ ప్లాంట్, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు, అగ్రికల్చర్ , సేరికల్చర్ ,హార్టికల్చర్ లలో ఉపాధి అవకాశాలు కల్పిస్తుందనీ మంత్రి పేర్కొన్నారు. హుస్నాబాద్ లోని ఏడు మండలాలు ఏడు మెడికల్ కాలేజీల ద్వారా దత్తత ఇచ్చి మెడికల్ క్యాంపులు పెడుతున్నామన్నారు. ఎంఎన్ జి, బసవతారకం కాన్సర్ హాస్పిటల్ ద్వారా కాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు చేస్తామని ,కరీంనగర్ లయన్స్ క్లబ్ ద్వారా కంటి పరీక్షలు నిర్వహిస్తామని వెల్లడించారు. హుస్నాబాద్ ను ప్లాస్టిక్ రహిత నియోజకవర్గంగా మార్చమని ప్రతి గ్రామగ్రామాన స్టీల్ బ్యాంక్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మహిళలు తమ పిల్లలకు విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని ఇటీవల ప్రభుత్వం చేసిన ఇంటింట సర్వే లో ఉన్నత చదువులు చదివిన కుటుంబాలు మాత్రమే ఉన్నత స్థాయిలో ఉన్నాయన్నారు. నియోజకవర్గంలో మొదటి దశలో మంజూరు అయిన 3500 ఇందిరమ్మ ఇళ్లు వేగంగా పూర్తవుతున్నాయని త్వరలో మరో 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని హామీ ఇచ్చారు.అన్ని మండలాల్లో మండల సమైక్య లకు , గ్రామ సమైక్య లకు స్థలాలు సేకరించి భవనాల కోసం నిధులు కేటాయిస్తామని తెలిపారు. ప్రతి మహిళకు ఒక సోదరుడు లాగ మీ అందరికీ అండగా ఉంటామనీ భవిష్యత్ లో మహిళలు ఆర్థికంగా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సిద్దిపేట ,కరీంనగర్, హనుమకొండ కలెక్టర్లు హైమవతి , పమేలా సత్పతి, స్నేహ శబరిష్, అడిషనల్ కలెక్టర్లు, గ్రంథాలయ సంస్థ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు,ఇతర ముఖ్య నేతలు అధికారులు పాల్గొన్నారు.



## మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తోటకూర వజ్రేష్ యాదవ్

**వజ్రేష్ యాదవ్ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన తుంగతుర్తి రవి**

మేడిపల్లి వాయిస్ టుడే న్యూస్, నవంబర్ 23 : మేడ్చల్%-%మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తోటకూర వజ్రేష్ యాదవ్ ఎన్నికైన సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, బోడుప్పల్‌లోని వారి స్వగృహమున కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ, తోటకూర వజ్రేష్ యాదవ్ నాయకత్వంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని, పార్టీ కార్యకలాపాలు ప్రజలకు మరింత చేరువవుతాయని విశ్వసిస్తున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి పేద కుటుంబానికి చేరే విధంగా, పార్టీ పటిష్టమైన ప్రజా వ్యూహాలతో ముందుకు సాగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జంగాచారి,వంగూరి పరమేష్, పవన్ గౌడ్, పాండురంగ రెడ్డి, సతీష్, భాష గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ తవ్వకాలకు అడ్డు ఎవ్వరూ?

**నేను చెప్పిందే చట్టం ? చేసిందే శాసనం ?**

**అంటున్న మాఫియా? కాకుల గుట్ట కనుమరుగు**

రాయికల్ ( వాయిస్ టుడే) రాయికల్ మండలం లోని కుమ్మరి పల్లి ప్రధాన రెవెన్యూ గ్రామంలో గల కాకుల గుట్ట కనుమరు కానుందా ?రికార్డులో తప్ప నేడు కనబడక పోతుందా ? అనే సందేహంలో వాస్తవం ఉంది ,కాకుల గుట్టకు తవ్వకాలు జరిపి ఆ మట్టిని నూతన నిర్మాణాలకు మరియు ఇతర కట్టడాలకు,యాథేచ్ఛగా మట్టిని తరలిస్తున్న స్పందించే మనుషులు మాత్రం కానరారు

కాగా రాత్రులు లైటింగ్ లు పెట్టి మరి తవ్వకాలు జరుపగా అడ్డుపడిన వారికి నజరాణాలు ఇవ్వగా ప్రకృతి వినాశనం చట్టబద్ధం అవ్వగా స్పందించే వాడే కన రాడే అనే వేదన వర్ణా తీతం, గత అనేక సంవత్సరాల నుండి కాకుల గుట్ట మట్టి తవ్వకాలపై సదరు మైనింగ్ రెవెన్యూ అధికారులు విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని పర్యావరణ ప్రేమికుల కోరుతున్నారు లేనియెడల కోర్టును ఆశ్రయిస్తామని వారు తెలుపుతున్నారు.

## లారీ,ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి...

ఇబ్రహీంపట్నం.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి. నవంబర్ 23: జగిత్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. లారీ,ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో ద్విచక్ర TS 02ED4398 నంబర్ గల వాహన దారుడు అక్కడికక్కడే చనిపోయిన ఘటన జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడిపల్లి గ్రామ శివారు జాతీయ రహదారి 63 పై లారీ, ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మరణించినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న ఇబ్రహీంపట్నం పోలీసులు ఘటన వద్దకు చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




## సీనియర్ క్రీడాకారుల క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభించిన డిసిసి అధ్యక్షులు

రామకృష్ణాపూర్ నవంబర్ 23( వాయిస్ టుడే) : సింగరేణి కోల్డ్ ఫీల్డ్ వెటరన్ క్రీడాకారుడు కబీర్ ఈనెల పదవీకాలం ముగియన్న సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం స్థానిక సింగరేణి టాగూర్ స్టేడియంలో సింగరేణి సీనియర్ క్రీడాకారుల స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఈ క్రికెట్ మ్యాచ్ ను మంచిర్యాల జిల్లా నూతన డిసిసి అధ్యక్షులు పిన్నింటి రఘునాథరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రికెట్ మ్యాచ్ ను ప్రారంభించారు. మ్యాచ్ నిర్వాహకులు స్వతహాగా ఫుట్ బాల్ క్రీడాకారుడైన రఘునాథరెడ్డిని నూతన డిసిసి అధ్యక్షులుగా నియమించిన సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, జిల్లా అధికార ప్రతినిధి ఓడ్నాల శ్రీనివాస్, నాయకులు గాండ్ల సమ్మయ్య ,నీలం శ్రీనివాస్ గౌడ్ ,సింగరేణి క్రీడాకారులు పాల్గొన్నారు.



## బహుజన వర్గాల వెలుగు రేఖ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**53వ డివిజన్ కార్పొరేటర్ సోదా కిరణ్**

హనుమకొండ, వాయిస్ టుడే: బహుజన వర్గాల వెలుగు రేఖ డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అని 53వ డివిజన్ కార్పొరేటర్ సోదా కిరణ్ అన్నారు. ఆదివారం ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదినం సందర్భంగా కార్పొరేటర్ సోదా కిరణ్ ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు ఆయన జన్మదినం జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సోదా కిరణ్ మాట్లాడుతూ ఐపీఎస్ అధికారిగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోలీసు విభాగం ద్వారా రాష్ట్రానికి ఎంతో సేవ చేశారని అన్నారు. కేసీఆర్ హయాంలో వారి మార్గనిర్దశంలో గురుకులాల అభివృద్ధికి విశేషమైన కృషి చేశారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీకి వెన్నెముకగా ఉన్నారని.. ప్రజా సమస్యలపై పార్టీ తరపున పోరాడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ కుసుమ లక్ష్మీనారాయణ,నాయకులు సల్వాజీ రవీందర్ రావు,ఆర్.కే నరేంద్ర,సూరాసి మహేష్,మంద సృజన్ కుమార్,రాజు,శివ ప్రసాద్,అన్వర్,ఖదీర్,ఇర్షాద్,షకీల్,అహ్మద్,అశోక్ పాల్గొన్నారు.

# ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వ స్పోర్ట్స్ పాలసీ

**క్రీడల పట్ల ప్రతి ఒక్కరూ ఆసక్తి పెంచుకోవాలి**

**మారథాన్ పోటీ నిర్వహణతో దేశవ్యాప్తంగా జిల్లా ఖ్యాతి**

**సీఎం రేవంత్ రెడ్డి సంకల్పంతో క్రీడా పాలసీని అమలు చేస్తున్నారు**

**విజయ డెయిరీకి పూర్వవైభవం తీసుకువస్తాం**

**హనుమకొండలో మారథాన్ ప్రారంభంలో రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి**




ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీని తీసుకువచ్చిందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ అభివృద్ధి, యువజన, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం ఉదయం నాయిని విశాల్ ఫౌండేషన్,క్రెడాయి వరంగల్,తెలంగాణ రన్నర్స్,కియాన్ ఇన్ ఫ్రా సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ ట్రైసిటీ హాఫ్ మారథాన్-2025ను రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనా రెడ్డి, ఎమ్మెల్యేలు,ప్రజాప్రతినిధుల సమక్షంలో హాఫ్ మారథాన్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ క్రీడల పట్ల ప్రతి ఒక్కరూ ఆసక్తిని పెంపొందించు కోవాలన్నారు. జీవితంలో సంతోషంగా ఉండాలని.. సంతోషంగా ఉంచాలని పేర్కొన్నారు. క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులను రాణించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీని తీసుకువచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. హనుమకొండలో నిర్వహిస్తున్న మారథాన్ పోటీలు రాష్ట్రవ్యాప్తంగా వ్యాప్తించాలని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా రాష్ట్రంలోనే 4వ క్రీడా పాఠశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాకు కేటాయించారని తెలిపారు. యువత, విద్యార్థులు చిన్న చిన్న సమస్యలకే ఒత్తిడి, న్యూనతకు లోనవుతున్నారని అన్నారు.మత్తు వదిలి మైదానాలకు చేరాలని సూచించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో క్రీడా పాలసీని అమలు చేస్తున్నారని, దీంతో రాష్ట్రంలోని వేలాది మైదానాలను క్లీన్ చేస్తున్నామని పేర్కొన్నారు. క్రీడాకారులను తీర్చిదిద్దే విధంగా అంతర్జాతీయ కోచ్ లను తీసుకువచ్చి క్రీడల్లో విద్యార్థులు,యువత రాణించే విధంగా ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. ఇక్కడినుండే దేశానికి, అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనేలా చేస్తామన్నారు. మారథాన్ లో పాల్గొంటున్న క్రీడాకారులు నీలిరంగు టీ షర్టులు ధరించి పరిగెడుతుంటే వరంగల్ కు బ్లూ పెయింట్ వేసినట్టు ఉందన్నారు. మారథాన్ నిర్వహణతో మంచి వాతావరణాన్ని జిల్లా నుండి రాష్ట్రానికి తద్వారా దేశానికి పరిచయం చేసినట్లయిందని అన్నారు. తాను రంజీ గేమ్స్ ఆడుతున్న సమయంలో తన తల్లిదండ్రులు ఎందుకు ఆటలాడుతున్నావని తిట్టేవారని, ఇప్పుడున్న పరిస్థితుల్లో తమ పిల్లలు ఎందుకు ఆటలు ఆడడం లేదని తల్లిదండ్రులు బాధపడుతున్నారని అన్నారు. తమ పిల్లలను క్రీడల్లో రాణించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. విజయ డెయిరీకి పూర్వ వైభవం తీసుకువస్తామన్నారు. దాదాపు 35 కోట్ల రూపాయలతో విజయ డెయిరీని అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. నాయిని విశాల్ ఫౌండేషన్,ఇతర సంస్థల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మారథాన్ నిర్వహించినందుకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులకు అభినందనలు తెలిపారు.

అనంతరం స్థానిక వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మారథాన్ లో పాల్గొనేందుకు వేలాదిమంది వచ్చారని, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. మారథాన్ నిర్వహణతో జిల్లాకు మంచి పేరు వచ్చిందని అన్నారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రంలోని మిగతా జిల్లాల్లో కూడా నిర్వహించేందుకు ఆసక్తి ని చూపిస్తున్నారని తెలిపారు. మారథాన్ నిర్వహణలో సహకరించిన స్పాన్సర్లకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం 5కె మారథాన్ ను రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి జెండా ఊపి ప్రారంభించి పరుగులో మంత్రి, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనా రెడ్డి,ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి,రేవూరి ప్రకాష్ రెడ్డి, కెఆర్ నాగరాజు,మేయర్ గుండు సుధారాణి,కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి,వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్,ఎన్పీడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఇనగాలకు అభినందనల వెల్లువ

### శుభాకాంక్షలు తెలిపిన పలువురు

హనుమకొండ, వాయిస్ టుడే: హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి నియమితులైన సందర్భంగా ఆదివారం నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి మరియు ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య లను వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మరియు హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితెల ప్రణవ్ హనుమకొండలోని ఇనగాల గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. వారి వెంట నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు. హనుమకొండ న్యాయవాదులు లడె రమేష్,విద్యాసాగర్ రావు మరియు తదితరులు ఇనగాలను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు.

## ముగిసిన రిజర్వేషన్ల క్రతువు



భువనగిరి: గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు ముమ్మరంగా కసరత్తులు జరుగుతున్నాయి. ఎస్సీ, ఎస్టీలకు 2011 జనాభా ప్రాతిపదికన, బీసీలకు డెడికేటెడ్ కమిషన్ సిఫార్సుల ఆధారంగా రిజర్వేషన్లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆదివారం ఖరారు చేశారు. రిజర్వేషన్లు మొత్తంగా 50 శాతం మించొద్దన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు క్రతువును ముగించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు పర్యవేక్షణలో భువనగిరి డివిజన్‌లో 12 మండలాలకు, చౌటుప్పల్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఐదు మండలాలకు మహిళా రిజర్వేషన్లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తి చేశారు. అంతకు ముందే ఎస్సీ, ఎస్టీ బీసీ రిజర్వేషన్లను నిర్ణయించి జాబితాలు సిద్ధం చేశారు. వాటి ఆధారంగా మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు రొటేషన్ పద్ధతిలో లాటరీ ద్వారా నిర్ణయించారు. భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్‌రెడ్డి రిజర్వేషన్లను ఫైనల్ చేశారు.

**జాబితాల తయారీలో నిమగ్నం**

రిజర్వేషన్ల ప్రక్రియను మండల వారీగా జాబితా రూపొందించడంలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది. సర్పంచులతో పాటు వార్డు మెంబర్ల రిజర్వేషన్లు నిర్ణయించారు. జిల్లాలో 427 గ్రామపంచాయతీలు, 3,704 వార్డులున్నాయి. వార్డుల రిజర్వేషన్లు ఎంపీడీవో కార్యాలయంలో జరిగాయి. 427 పంచాయతీల్లో వంద శాతం ఎస్టీలున్న పంచాయతీలు 36 ఉండగా, మొత్తం సంఖ్యలో వాటిని మినహాయించి 391 పంచాయతీలను పరిగణలోకి తీసుకొని రిజర్వేషన్లు నిర్ణయించారు. 188 సర్పంచి స్థానాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కేటాయించగా 203 పంచాయతీలను అన్‌రిజర్వ్‌డ్ స్థానాలుగా నిర్ణయించారు. జాబితాలను ప్రభుత్వ ఆమోదానికి పంపి, గెజిటెడ్ నోటిఫికేషన్ విడుదల చేస్తామని అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు.

# లేబర్ కోడ్‌ల జీవో ప్రతులు దగ్ధం



తొర్రూరు, నవంబర్ 23 వాయిస్ టుడే : కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాల సవరణ అంటూ పెట్టుబడిదారులకు అనుకూలంగా తీసుకొచ్చిన కార్మిక చట్టాలను రద్దు చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. టియుసిఐ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా ఆదివారం తొర్రూర్ లోని పూలే విగ్రహం ఎదురు గా నిరసన వ్యక్తం చేస్తూ నాలుగు లేబర్ కోడ్స్ గెజిట్ కాపీని దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ దేశ కార్మిక వర్గం సుదీర్ఘకాలం త్యాగాలు ఆందోళనలో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలగర్భంలో కలిసిపోయే విధంగా మోడీ ప్రభుత్వం పూలుకోవటం దుర్మార్గమైన చర్యని వారు అన్నారు ,కార్మిక ఆగ్రహ జ్వాలాలకు భయపడుతూ వెనకడుగు వేస్తూ వచ్చిన మోడీ బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడంతోటే కేంద్రంలో ఉన్న కార్పొరేట్ అనుకూల విధానాలు అమలు వేగవంతం చేశారని వారు విమర్శించారు ,దీనిలో భాగంగానే 29 కార్మిక చట్టాలు రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను అమలులోకి తెస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం దుర్మార్గమైన చర్యని వారు ఆరోపించారు, జారీ చేసిన జీవోలను వెంటనే ఉపసరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కోడ్ అమల్లోకి వస్తే కార్మికులు సమ్మె హక్కుతో పాటు సంఘం పెట్టుకునే హక్కు కూడా మరియు అనేక ప్రయోజనాలను కోల్పోతారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గాన్ని పెట్టుబడిదారులకు కట్టు బానిసలు చేయటం కోసమే ఇలాంటి చర్యలకు పూనుకుందని వారు అన్నారు. ఈ చర్యల వల్ల కార్మికుల పని గంటలు పెరుగుతాయని అసంఘటితరంగా కార్మికులకు చట్టపరిధిలో లభించే హక్కులు కోల్పోతారని, లేబర్ కోడ్ వలన వేతనాలనే పదానికి కొత్త నిర్వచనం ఇస్తున్నారని ఇలాంటి దుర్మార్గమైన ఆలోచనను వెంటనే విరమించుకోవాలని వారి సందర్భంగా కోరారు. ఈ గెజిట్ లో కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇస్తామని చెప్పటం విడ్డూరంగా ఉందని వారు అన్నారు. 2016లో సుప్రీంకోర్టు తీర్పిస్తే ఈనాటి వరకు అమలు చేయకుండా దొడ్డిదారిన ఇలాంటి జీవోలు ఇచ్చి మోదీ ప్రభుత్వం 50 కోట్ల మంది కార్మికులను మోసం చేయడం తప్ప మరొకటి కాదని వారు అన్నారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లనువెంటనే రద్దు చేయాలని, కార్మిక హక్కులను కాపాడాలని ఈ వారి డిమాండ్ చేశారు ,కనీసం ఈ కోడ్ లను రూపకల్పన చేసేటప్పుడు కార్మిక సంఘాలతో చర్చించకపోవడం నీతి భాహ్యమైన చర్యని వారు అన్నారు. ఏకపక్ష నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోకుంటే రాబోయే కాలంలో అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా నాయకులు పాద్య బీకు, అర్వపల్లి వెంకన్న,వడ్లకొండ లక్మయ్య, బానోతు బాలు, టియుసిఐ తొర్రూర్ ఏరియా నాయకులు మాచర్ల మురళి,సోమయ్య, మల్లయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్‌ను వాయిదా వేయాలి

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తో ఎన్నికలు నిర్వహించాలి**

**రాష్ట్ర బీసీ మేధావుల ఫోరం కార్యదర్శి డాక్టర్ రమేష్**

తొర్రూరు, నవంబర్ 23 వాయిస్ టుడే : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తో కలిపి ఎన్నికలు నిర్వహించాలని,సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్ ను వెంటనే వాయిదా వేయాలని రాష్ట్ర బీసీ మేధావుల ఫోరం కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేష్ డిమాండ్ చేశారు.ఆదివారం డివిజన్ కేంద్రంలో విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ చందా మల్లయ్య తో కలిసి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్ ను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు.42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించి బీసీల ఓట్లతో పీఠం ఎక్కి స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేసిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీని అమలు చేయకుండా ఎన్నికలు నిర్వహించడం విడ్డూరంగా ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే కేంద్రం నుండి 3 వేల కోట్ల రూపాయలు మార్చి లోగా విడుదలైతాయనే సాకుతో ఎన్నికలు నిర్వహిస్తున్నారని, జూబ్లీహిల్స్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అనుకూలంగా ఉంటుందని ఎన్నికల్లో వెళ్తున్నారని అన్నారు.రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీల అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి ఢిల్లీకి వెళ్లి రాబోయే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టే విధంగా ఒత్తిడి తీసుకురావాలన్నారు.అగ్రవర్ణాలకు ఈడబ్ల్యూఎస్ 10 శాతం రిజర్వేషన్లు కొద్ది రోజులోనే ఆమోదించుకున్న విషయం కేంద్ర ప్రభుత్వానికి తెలుసని గత 78 సంవత్సరాల నుండి అణగారి పోతున్న చట్టసభల్లో ప్రాతినిధ్యం లేకుండా బడుగు బలహీన వర్గాల కు చెందిన కులాలు వారి జనాభా దామాషా ప్రకారం విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో చట్టబద్ధత కల్పించాలన్నారు. ఈనెల 25న తొర్రూరు డివిజన్ కేంద్రంలో జరిగే ధర్నాను బీసీలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో సిడబ్ల్యుసి చైర్ పర్సన్ నాగవాణి,బీసీ నాయకులు కొత్తూరు రమేష్ ముదిరాజ్, డాక్టర్ కూరపాటి రాధిక,చల్లా సహదేవ్, దోనుక కుమారస్వామి,కొదునూరు సధాకర్, తల్లారి అశోక్, డోనక ఐలయ్య, సాదు రాములు, పినాకపాణి, పుప్పాల మధు, కుమార్, సోమన్న, బుర్రి సత్యనారాయణ,వల్లపు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.సి.సి 78వ ఆవిర్భావ దినోత్సవ ర్యాలీ

**ఆకట్టుకున్న విద్యార్థుల అవగాహన ప్రదర్శనలు**

నాగార్జునసాగర్ నవంబర్ 23 వాయిస్ టుడే : నాగార్జునసాగర్‌లో ఘనంగా ఎన్‌సీసీ 78వ ఆవిర్భావ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఆదివారం నాగార్జునసాగర్ మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రవికుమార్ అధ్యక్షతన 78వ ఎన్.సి.సి ఆవిర్భవ దినోత్సవని అత్యంత వైభవంగా నిర్వహించారు,ముందుగా వన్, టూ,ఎన్,సి.సి విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.పాఠశాల ఆవరణ లో ర్యాలీ వేడుకలను నిర్వహించారు, విద్యార్థులు పూర్తి యూనిఫాంతో,అత్యంత క్రమశిక్షణతో చేసిన విద్యార్థుల ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి,విద్యార్థులు చేతుల్లో జాతీయ జెండాలు పట్టుకుని ప్లాకార్డులు,పలికారు,ఈ సందర్భంగా మున్సిపల్ రవికుమార్ మాట్లాడుతూ 78 ఏళ్లుగా దేశ రక్షణలోనూ,ప్రకృతి వైపరీత్యాల సమయంలోనూ ఎన్‌సీసీ క్యాడెట్లు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు.విద్యార్థి దశ నుండే క్రమశిక్షణ, దేశభక్తి,సేవాభావాన్ని అలవర్చుకోవడానికి ఎన్‌సీసీ ఒక అద్భుతమైన వేదిక అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో,ఏ.టి.పి సంతోష్,ఎన్ సి సి అధికారులు,వెంకటేష్ గణేష్ మరియు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## అనుమానంతోనే మహిళ హత్య

గరిడేపల్లి: గానుగబండలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన కేసును పోలీసులు రెండు రోజుల్లోనే ఛేదించారు. సీఐ చరమందరాజు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన షేక్ సైదాబి ఈనెల 19న అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. వానాకాలం సీజన్‌లో సైదాబి గ్రామస్థులతో కలిసి జనగామ జిల్లా బచ్చన్నపేటకు వరి నాట్లకు వెళ్లింది. పాలెల్లి హుస్సేన్ సైతం అక్కడకు వెళ్లాడు. అక్కడ సైదాబితో హుస్సేన్ పరిచయం పెంచుకున్నాడు. ఆ పరిచయం వివాహేతర సంబంధానికి దారి తీసింది. ఇంటికి వచ్చిన తర్వాత వీరిద్దరు అప్పుడప్పుడూ గానుగబండలోని ఓ గడిదొడ్డిలో కలుసుకునేవారు. ఈ క్రమంలో సైదాబి వేరే వ్యక్తులతో మాట్లాడుతుందని హుస్సేన్ అనుమానం పెంచుకున్నాడు. ఎలాగైనా ఆమెను చంపాలని నిర్ణయించుకున్నాడు. 19వ తేదీ రాత్రి ఎప్పుడూ కలుసుకునే దొడ్డి వద్దకు రమ్మన్నాడు. రాత్రి వేళ మద్యం సేవించి ద్విచక్రవాహనంపై దొడ్డి దగ్గరకు వెళ్లాడు. ఆమెతో గొడవ పడి గొంతునులిమి హత్యచేశాడు. ఆ విషయం అదే గ్రామానికి చెందిన ఓ మహిళకు చెప్పి పరారయ్యాడు. ఈ విషయం ఎవరికీ తెలియకపోవడంతో అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసుగా నమోదు చేశారు. మృతురాలి భర్త సైదా హుస్సేన్ ఇచ్చిన ఫిర్యాదులో అనుమానితుడిగా పాలెల్లి హుస్సేన్‌ను పేర్కొన్నారు. ఈమేరకు సాంకేతికత ఆధారంగా దర్యాప్తు చేసిన పోలీసులు నిందితుడు పాలెల్లి హుస్సేన్‌ను అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టినట్లు సీఐ తెలిపారు. నిందితుడి నుంచి సెల్, ద్విచక్రవాహనం, మృతురాలి సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

## వాగులో మునిగి విద్యార్థి మృతి

**వార్త తెలిసి గుండెపోటుతో నాయనమ్మ కన్నుమూత**



అశ్వారావుపేట, జీలుగుమిల్లి: సరదాగా వాగులో స్నానానికి దిగి ప్రమాదవశాత్తు మునిగి ఓ విద్యార్థి మృతి చెందిన ఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెం సమీపాన జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం దొంతికుంట కాలనీకి చెందిన గుమ్మళ్ల యశ్వంత్(16) అశ్వారావుపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. ఆదివారం సెలవు కావడంతో స్నేహితులతో కలిసి సరదాగా స్నానాలు చేసేందుకు కామయ్యపాలెం వచ్చారు. వాగులో దిగాక లోతు తెలియక ప్రమాదవశాత్తు మునిగి చనిపోయారు. స్థానికుల సాయంతో మృతదేహాన్ని పైకి తీసి స్వగ్రామానికి తరలించారు. కుటుంబీకులు కన్నీరుమున్నీరుగా విలపించారు. అయితే మనవడి మృతి వార్త తెలిసిన నాయనమ్మ వెంకమ్మ(72) గుండెపోటుతో మృతి చెందడంతో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.